


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక

శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జులు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.

కర్నూలు సంపుటి : 03, సంచిక : 282 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం -21- జూన్ - 2026
Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

## ట్రంప్ మాట బేఖాతరు.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

- దక్షిణ లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు
- వైమానిక దాడుల్లో దాదాపు 16 మంది మృతి
- ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం



ఇరాన్-అమెరికా మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన గంటల్లోనే మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. లెబనాన్ దక్షిణ ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 16 మంది మరణించినట్లు అక్కడి ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. మిగతా 2లో

## అమెరికానే ఒప్పందం కోసం ఆత్రుత చూపింది: ఖమేనీ

- అమెరికాతో కుదిరిన ఒప్పందంపై ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఆసక్తికర వ్యాఖ్యలు
- నిరాశతో ట్రంప్ అనేక ఒత్తిళ్లు తెచ్చినట్లు వెల్లడి
- ఒప్పందంపై తనకు భిన్నాభిప్రాయం ఉందని వ్యాఖ్య
- భవిష్యత్తులో అదనపు డిమాండ్లు తెస్తే అంగీకరించమని స్పష్టీకరణ



అమెరికా-ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందంపై ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## కౌలు రైతులకూ "అన్నదాత సుఖీభవ" వర్తింపజేయాలి



- రైతులకు యూరియా కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- ఆక్వా రైతులను ఆదుకున్నట్టు ప్రభుత్వం డ్రామాలాడుతోంది
- ఫీడ్ రేటు రెండుసార్లు రూ. 14లు పెంచి రూ.4లు తగ్గించారు

రైతులకు యూరియా కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని మాజీ మంత్రి కురసాల కన్నబాబు డిమాండ్ చేశారు. కాకినాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా గాలికొదిలేసిందని, వైయస్ జగన్ గారు ప్రశ్నిస్తే తప్ప ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వంలో చలనం రావడం లేదని చెప్పారు. రెడ్ బుక్ రాజ్యాంగం కారణంగానే రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, మాది మంచి ప్రభుత్వమని చెబుతూనే ప్రజలను మిగతా 2లో

## బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి..

# మాకు ఇగోలు లేవు

- కోల్‌కతాలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఏపీలో పెట్టుబడులకు ఉన్న సానుకూల అంశాలను వివరించిన లోకేశ్
- రాష్ట్రాన్ని పారిశ్రామిక, తయారీ హబ్‌గా మార్చడమే లక్ష్యమన్న మంత్రి
- ఏపీ ప్రభుత్వ చురుకైన విధానాలను అభినందించిన పారిశ్రామికవేత్తలు
- రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వ్యాపారవేత్తలకు విజ్ఞప్తి
- కోల్‌కతాలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సదస్సులో లోకేశ్ కీలక ప్రసంగం
- స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు సూత్రాలతో ఏపీ ముందుకు వెళ్తోందని వెల్లడి
- రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు ఆహ్వానం
- సంస్కరణల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందంజలో ఉందని వివరణ

**ఏపీ పారిశ్రామికాభివృద్ధికి సహకరించండి**

**పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ పిలుపు**

**బెంగాల్ స్ఫూర్తి.. రాష్ట్రాల మధ్య పోటీ అవసరం**



బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మించగలవని, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు ప్రధాన సూత్రాలను ప్రత్యేకతలుగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్‌లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 'ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలు' అనే అంశంపై మిగతా 2లో

## మణికొండలో జనసేన కొత్త కార్యాలయాన్ని

# ప్రారంభించిన పవన్ కల్యాణ్

గత కొద్ది రోజులుగా తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టిసారించిన ఆయన.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సొంతంగా పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు.

ప్రతి పంచాయతీలో ఒక నర్సరీ

'వీబీ-జీరామ్‌జీ' పథకం కింద నర్సరీల పెంపకం

కొండల్లో చల్లేందుకు 2.6 కోట్ల సీడ్ బాల్స్ సిద్ధం



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మణికొండలో జనసేన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. గత కొద్ది రోజులుగా తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టిసారించిన ఆయన.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సొంతంగా పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని మణికొండలో జనసేన పార్టీ తెలంగాణ నూతన రాష్ట్ర కార్యాలయాన్ని జనసేనాని పవన్ కల్యాణ్ తన చేతుల మీదుగా అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు, పీఏసీ సభ్యులు, భారీ సంఖ్యలో తరలివచ్చిన జనసైనికులు, వీరమహిళలతో మణికొండ ప్రాంతం మొత్తం సందడిగా మారింది. నూతన కార్యాలయంలో మిగతా 2లో

## నీట్ సూసైడ్ బాధిత కుటుంబాలకు

# కోటి పరిహారమివ్వండి




- నీట్ పేపర్ లీకేజీ వల్ల కొందరు విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు.
- దేశవ్యాప్తంగా కొన్ని చోట్ల విద్యార్థులు ఆ టెన్షన్ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు.

న్యూఢిల్లీ: నీట్ పేపర్ లీకేజీ వల్ల కొందరు విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. దేశవ్యాప్తంగా కొన్ని చోట్ల విద్యార్థులు ఆ టెన్షన్ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. మిగతా 2లో

## కృష్ణలంక పోలీస్ స్టేషన్

# సీసీ టీవీ ఫుటేజ్‌లన్నీ విడుదల చేయాలి

**గాదె సాయికృష్ణది ప్రభుత్వ హత్యే**

- రెడ్ బుక్ రాజ్యాంగం కారణంగానే దారుణాలు
- అందుకే నిందితులుగా సీఎం, మంత్రి లోకేష్, హోంమంత్రి అనితలను చేర్చాలి
- సీఐపై హత్యాయత్నం కేసు నమోదు చేశారంటే సాయికృష్ణని చంపేశారని ప్రభుత్వం ఒప్పుకున్నట్టే
- సీఐ నాగరాజుని బలిచేసి మిగతా పోలీసు ఉన్నతాధికారులను తప్పించే కుట్ర



కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో లాకప్ డెత్‌కి గురైన కాపు యువకుడు గాదె సాయికృష్ణది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు కోసం పోలీసులను విచ్చలవిడిగా వాడుకుంటున్న మిగతా 2లో

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన

# 235వ ఎస్ఎల్‌బీసీ సమావేశం..

**జూన్ 20వ తేదీన అన్నదాత సుఖీభవ**

- అండగా ఉంటాం.. సాయికృష్ణ తల్లికి సీఎం చంద్రబాబు భరోసా
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ) సమావేశం జరిగింది.
- ఏపీ సచివాలయంలోని 5వ బ్లాక్‌లో శుక్రవారం మధ్యాహ్నం 235వ బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించారు.




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ) సమావేశం జరిగింది. ఏపీ సచివాలయంలోని 5వ బ్లాక్‌లో ఈరోజు (శుక్రవారం) మధ్యాహ్నం 235వ బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించారు. మిగతా 2లో

## కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న

# నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం



- కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు.
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఈ రెండేళ్లలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు.
- మిగిలిన సంక్షేమ కార్యక్రమాలు దశలవారీగా పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని కేంద్ర పౌర విమానయాన మిగతా 2లో

## విజయవాడ కస్టడీ డెత్:

# సీబీఐ విచారణ జరిపించాలి

- ఈ కేసులో సీఐ ఒక్కడిని బాధ్యుడిగా చేస్తే సరిపోదు
- ఈ నేరంలో విజయవాడ సీపీ, డీజీపీకీ భాగముంది
- ఈ ఘటనకు బాధ్యులైన వారందరిపై మర్డర్ కేసు పెట్టాలి
- కొడుకు కోసం ఆ తల్లి పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగింది
- ఫొటోకు దండ వేసుకోమని సీఐ హేళన చేశారు
- ఆమె ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు చెత్తబుట్టలో పడేశారు
- సాయికృష్ణను చంపేశాక లీడర్ల ద్వారా తల్లితో బేరసారాలు
- తల్లి హైకోర్టును ఆశ్రయించడంతో పోలీసుల్లో భయం
- బాధిత కుటుంబానికి అండగా వైఎస్సార్‌సీపీ
- చివరికి చంపామని ఒప్పుకుంటూ సీఐ సస్పెన్షన్
- మే నెలలోనే ఇలాంటి ఘటనలు రెండు జరిగాయి

**విజయవాడ కస్టడీ డెత్ కేసుపై సీబీఐ విచారణకు జగన్ డిమాండ్**

**మే 9 నుంచి అదృశ్యమైన యువకుడు సాయికృష్ణ**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ తీరుపై విమర్శలు**

విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో 25 ఏళ్ల గాదె సాయికృష్ణ అనుమానాస్పద మృతిపై సీబీఐ విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సాయికృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం మిగతా 2లో




## నాసిరకం మందుల చెలామణిపై

# ఉక్కుపాదం మోపాలి



- గత రెండేళ్లలో కనిపించిన పురోగతితో అలసత్వం వద్దు
- ఉదాసీనంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవు
- ఏడాదికి 13వేల నమూనాల సేకరణ జరగాలి

నాసిరకం ప్రాణధార మందులను త్వరగా గుర్తించి, వాటి విక్రయాలను నిరోధించడంలో విజయవాడలోని రాష్ట్ర ఔషధ పరీక్ష ప్రయోగాశాల కీలక పాత్ర పోషించబోతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గడిచిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల మిగతా 2లో

# అంబా భవాని దేవాలయంలో రేపు జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఆచార్య చక్రవర్తి చార్యులు



అలంపూర్, శివసూర్య, జూన్ 20: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకాఐజా పట్టణంలోని అంబాభవానీ ఆలయం లో రేపు నిర్వహించబడనున్న సామూహిక ఆధ్యాత్మిక ప్రసంగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయన విశ్వహిందూ పరిషత్ జిల్లా ఆచార్య సంపర్క్ ప్రముఖ్ ఆచార్య చక్రవర్తి చార్యులు తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజా మున్సిపాలిటీ పరిధిలోని అంబా భవాని దేవాలయంలో పలు కుల సంఘాల పెద్దల సమక్షంలో ఈ సామూహిక ఆధ్యాత్మిక ప్రసంగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భరత్, వెంకటేష్, మధుచారి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతినిధులు, విశ్వహిందూ పెద్దలు ప్రముఖులు, వికాస తరంగిణి సభ్యులు శ్రీ గురు ఓంకార పీఠం సభ్యులు పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆచార్య చక్రవర్తి చార్యులు ఒక ప్రకటనలో కోరారు.

# డీ.డీ.ఎన్.ఏస్. ఆధ్వర్యంలో చాలీసా విష్ణు సహస్రనామం



జోగులాంబ, శివసూర్య జూన్ 20 గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీ గుంటిరంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు



**ఐజ, శివసూర్య జూన్ 20 : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ ఆరవ వార్డు తుపత్రాల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుంటిరంగనాథ స్వామికి అధిక జ్యేష్ఠ మాసం అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం సందర్భంగా శుద్ధ షష్టి షష్టి శ్రీ ఆంజనేయ స్వామి గుంటిరంగనాథ స్వామికి పట్టణ మరియు గ్రామప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కేశవ నామాలతో రామానుజాచార్యఅష్టోత్తర శతనామావళి స్మరించుకొని భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి యొక్క గోవిందం భజగోవిందం హనుమాన్ చాలీసా విష్ణు సహస్ర నామావళి అష్టోత్తరాలు పల్లకి సేవతో ఊరేగింపుగా భక్తాదులందరూ భక్తి ప్రపత్తులతో కార్యక్రమాలు నిర్వహించి భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం స్వామివారికి కాయ కర్పూరాలు తీర్థప్రసాదాలను సమర్పించుకొని మొక్కులను చెల్లించుకుని అనంతరం ఆలయ అర్చకులు ఆచార్య శ్రీ వైష్ణవం చక్రవర్తి చార్యులు భక్తాదులందరికీ ఆశీర్వచనాలు మంగళా శాసనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు రమేష్ కౌన్సిలర్ మహేశ్వరివెంకన్నగౌడ్ రఘు శంకర్ ఆంజనేయులు వీరేష్ పాండు అమర్ సరస్వతి చిన్నఆంజనేయులు గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.**

# వికాస తరంగిణి జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో ఎల్కూరులో "మన గుడి" కార్యక్రమం



గద్వాల, శివసూర్య, జూన్ 20: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో వికాస తరంగిణి జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో "మన గుడి" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆధ్యాత్మిక ప్రసంగం నిర్వహించారు. సనాతన ధర్మం, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వాటి విలువలు మరియు విధివిధానాలపై సభలో విస్తృతంగా చర్చించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు ను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అర్చక సంఘం సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు.

# బంధాలను నిలుపుకోవాలంటే నమ్మకం కలిగి ఉండాలి జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



మహబూబ్నగర్, శివసూర్య, జూన్ 20:మనుషుల మధ్య బంధాలు చిరస్థాయిగా నిలవాలంటే పరస్పర నమ్మకం అత్యంత ముఖ్యమని జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు పేర్కొన్నారు.బంధాలను కొనసాగించడంలో విశ్వాసం ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఒకరిపై ఒకరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండటమే బలమైన సంబంధాలకు మూల కారణమని ఆయన స్పష్టం చేశారు.సత్ప్రవర్తన, నిజాయితీ, నిబద్ధతతో జీవిస్తూ పరిపూర్ణమైన విశ్వాసాన్ని కలిగి ఉండడం ద్వారా బంధాలను కాపాడుకోవచ్చని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ "మనసా -- వాచా -- కర్మణా" త్రికరణ శుద్ధితో జీవించడం మానవుడి ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని ఆచార్య చక్రవర్తి చార్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# హైటెన్షన్ వైర్లు తొలగించి రిజిస్ట్రేషన్లు చేయిస్తాం: టీడీపీ ఇన్‌ఛార్జ్ రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, శివసూర్య, జూన్ 20:మంత్రాలయం రాఘవేంద్రపురం కాలనీ మధ్యలో హైటెన్షన్ విద్యుత్ వైర్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్ సమస్యలను కాలనీవాసులు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డికి విన్నవించారు. కాలనీ ఏర్పడి చాలా సంవత్సరాలైనా ఇప్పటి వరకు ప్లాట్ల రిజిస్ట్రేషన్లు కావడం లేదని, కాలనీ మధ్యలో వెళ్తున్న హైటెన్షన్ వైర్ల వల్ల ప్రాణభయంతో బతుకుతున్నామని వాపోయారు. దీనిపై స్పందించిన రాఘవేంద్ర రెడ్డి.. ఈ సమస్యల పరిష్కారం కోసం జూన్ 9న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, విద్యుత్ సీఎండీని కలిసి హైటెన్షన్ వైర్ల తొలగింపునకు ఎస్టిమేట్ వేయించామని తెలిపారు. త్వరలోనే వైర్ల తొలగింపు పనులు పూర్తి చేయించి, ప్లాట్ల రిజిస్ట్రేషన్ సమస్యను కూడా పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలి: రాఘవేంద్ర రెడ్డి, లక్ష్మన్న



మంత్రాలయం,శివసూర్య ప్రతినిధి,జూన్ 20: మంత్రాలయం అంగన్వాడీ సెంటర్-3ను టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మన్న శుక్రవారం తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సిబ్బందిని రాఘవేంద్ర రెడ్డి, లక్ష్మన్న ఆదేశించారు. అనంతరం ఇరువురు నేతలు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పిల్లలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్ర ఆవరణలో మొక్కను నాటారు.సెంటర్లో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు ఉన్నాయని ప్రాజెక్టు అధికారి రాజేశ్వరి, సూపర్వైజర్లు సుమిత్ర, వీర గోవిందమ్మ, కార్యకర్త ప్రమీలమ్మ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రాఘవేంద్ర రెడ్డి, లక్ష్మన్న వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని



హామీ ఇచ్చారు.అనంతరం పరిసరాల పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పిస్తూ వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మంత్రాలయం పట్టణ అధ్యక్షుడు వరదరాజులు, క్లస్టర్ ఇంచార్జ్ పవన్ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు భీమేశ్వరి, కళ్యాణి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ దస్తగిరి బాబు, ఎస్సై విజయ్ కుమార్



మాధవరం,శివసూర్య, జూన్ 20:రాబోవు మొహర్రం పండుగ సందర్భంగా రచ్చుమర్రి, ఇతర గ్రామాల ప్రజలతో మంత్రాలయం సీఐ దస్తగిరి బాబు, మాధవరం ఎస్సై విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహర్రం పండుగ నిర్వహణకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలన్నారు.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరూ మద్యం విక్రయించరాదని, అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.గ్రామాల్లో గొడవలు చేస్తే గొడవలు చేసిన వారిపై చర్యలతో పాటు ఆ గ్రామాల్లో భవిష్యత్తులో ఎలాంటి పండుగలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మొహర్రం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

# పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు




మంత్రాలయం,శివసూర్య ప్రతినిధి,జూన్ 20:స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం రాఘవేంద్ర కూడలిలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాగన్న, డిప్యూటీ తహసిల్దార్ గురు రాజారావు, ఎంపీటీసీ మేకల వెంకటేశు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు పొరకలు పట్టుకుని రోడ్లను ఊడ్చి పరిశుభ్రతపై ప్రజలకు సందేశం ఇచ్చారు. 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమమని, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, తడి-పొడి చెత్త వేరుచేసి నిర్వహణ, బహిరంగ మలవిసర్జన రహిత స్థితిని కొనసాగించడం దీని ప్రధాన లక్ష్యాలని అధికారులు వివరించారు."ఆపరేషన్ క్లీన్ స్ట్రీట్" పేరుతో ప్రతి వీధిని శుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ పరిధిలో చెత్తను రోడ్లపై వేయకుండా స్వచ్ఛ సిబ్బందికి అందించాలని కోరారు.

# : తెదేపా సీనియర్ నాయకులు శివప్రకాష్ కు ఎమ్మార్పీఎస్ నేతల పరామర్శ



( శివసూర్య న్యూస్ హొళగుంద జూన్ 20 ) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త లెజెండ్ శివ ప్రకాష్ ను ఎంఆర్పిఎస్ నేతలు వాల్మీకి నాయకులు శనివారం పరామర్శించారు. రోబో టెక్ సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న వ్యాపారవేత్త



శివప్రకాష్ ను ఆదోని పట్టణంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. సర్జరీ చేయించుకున్న ఆయన త్వరగా కోలుకోవాలని కార్యకర్తలకు అభిమానులకు ఎల్లప్పుడూ అందుబాటులో తోడునీడగా ఉండే సీనియర్ నాయకులు వ్యాపారవేత్త లెజెండ్ శివప్రకాష్ దేవుని ఆశీస్సులతో తొందరలోనే కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వ్యాపార వ్యవహారాలలో రాజకీయ కార్యక్రమాలలో తురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై అభిమానంతో తన ఆరోగ్యం విశాలను తెలుసుకోవడానికి తన స్వగృహానికి విచ్చేసి నాయకులు పరామర్శించడంతో లెజెండ్ శివప్రకాష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ ఆదోని డివిజన్ అధ్యక్షుడు పంచగుండుగ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ తాలూకా ఇంచార్జ్ బి మల్లికార్జున, వాల్మీకి నాయకులు కల్లి పెద్ద నాగప్ప, వందవాగిలి కాలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి గారి 66వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



హొళగుంద శివసూర్య న్యూస్ :తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌములు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు గారి కుమార్తె, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి, హెరిటేజ్ సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి నారా భువనేశ్వరి గారి 66వ జన్మదిన వేడుకలు ఈరోజు హోలగుంద మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ గారు మరియు టీడీపీ యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్ గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, నారా భువనేశ్వరి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి ఆమె దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండిన జీవితం కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా శు



భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పంపతి గారు, యరిస్వామి గారు, టీడీపీ మైనారిటీ సీనియర్ నాయకులు డీఎస్ బాషా గారు, దిడి వెంకటేష్ గారు, జనసేన మండల కన్వీనర్ అశోక్ గారు, రామాంజి గారు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నారా భువనేశ్వరి గారు సేవా కార్యక్రమాలు, మహిళా సాధికారత, ప్రజా సంక్షేమం పట్ల చూపుతున్న అంకితభావం ఎంతో ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రతి క్లిష్ట సమయంలో పార్టీకి, నాయకత్వానికి అండగా నిలుస్తూ లక్షలాది మంది తెలుగు ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న మహోన్నత వ్యక్తిత్వమని పేర్కొన్నారు.భారీ సంఖ్యలో హాజరైన నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని, నినాదాలతో జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.ఆయురారోగ్యాలతో, ఆనందాలతో, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# 21న నీట్ పునఃపరీక్ష పకడ్బందీగా నిర్వహణకు సర్వం సిద్ధం

## నీట్ పున: పరీక్షలకు పటిష్ట బందోబస్తు చర్యలు ఎస్పీ జగదీష్



అనంతపురం, : (ఆదివారం) నిర్వహించనున్న చీజుజు (ఖ+)--2026 ప్రవేశ పరీక్షను అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ తరఫున పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. పరీక్షల సజావుగా నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేస్తూ ప్రజలకు, విద్యార్థులకు మరియు వ్యాపార వర్గాలకు క్రింది ముఖ్యమైన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5:15 గంటల వరకు నీట్ పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి నిర్దేశించిన సమయంలోపు హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి మధ్యాహ్నం 01:30 గంటలలోపు చేరుకోవాలన్నారు. అభ్యర్థులు ఈ-అడ్మిట్ కార్డ్ తో పాటు ప్రభుత్వంచే గుర్తింపబడిన ఏదో ఒక గుర్తింపు కార్డుతో పరీక్షకు హాజరు అవ్వాలన్నారు. ఈ పరీక్షకి మొబైల్ ఫోన్లు/ాు గాడ్జెట్లు/బ్లూ టూత్/ఏదైనా ఇతర కమ్యూనికేషన్ పరికరాలు పరీక్ష కేంద్రములోనికి అనుమతించబడవన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద డ్రోన్ కెమేరాలు వినియోగిస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ షాపులు, కంప్యూటర్ సెంటర్లు, స్కానింగ్ సెంటర్లు మరియు జిరాక్స్/ప్రింటర్ యంత్రాలు కలిగిన ఇతర దుకాణాలన్నింటినీ పరీక్ష సమయం ముగిసే వరకు తప్పనిసరిగా మూసివేయాలన్నారు. పరీక్షకు సంబంధించిన ఏ విధమైన పత్రాల కాపీలు తీయడం, ప్రింటింగ్ చేయడం లేదా అనుమానాస్పద కార్యకలాపాలకు సహకరించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని ,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.పరీక్షలకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి వదంతులు, అసత్య ప్రచారాలు లేదా నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మరాదు. అభ్యర్థులు పరీక్షా కేంద్ర సిబ్బంది మరియు భద్రతా సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ?పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో తల్లిదండ్రులు, ప్రజలు అనవసరంగా గుమికూడరాదనీ, కేంద్రాల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనదారులు సహకరించాలన్నారు.



అనంతపురం, : ఈనెల 21వ తేదీన ఆదివారం నీట్ 2026 పునఃపరీక్ష పకడ్బందీగా నిర్వహణకు సర్వం సిద్ధమని, నీట్ పరీక్ష నిర్వహణ మధ్యాహ్నం 2 గం.ల నుండి 5.15 ని.ల వరకు ఉంటుందని, నీట్ పరీక్షకి హాజరయ్యే అభ్యర్థులు మధ్యాహ్నం 1.30 గం.ల లోపు పరీక్ష కేంద్రంలో ఉండాలనీ, ఒక నిమిషం ఆలస్యమైనా కూడా అనుమతి ఉండదని పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం శ్రీ సత్య సాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలోని నీట్ సెంటర్ నందలి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పీ.జగదీష్ తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రిన్సిపల్ మరియు చీఫ్ సూపరింటెండెంట్ డా. సి.శాంతతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ పరీక్ష కేంద్రం బయట, లోపల చుట్టూ కలియ తిరిగారు. పరీక్ష హాలును, సిసి టీవీ పర్యవేక్షణ అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను తప్ప మిగిలిన వారు ఎవరిని ఎట్టి పరిస్థితుల్లోనైనా అనుమతించరాదని స్పష్టం చేశారు.ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా బయోమెట్రిక్ పరిశీలన చేయాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష సమయంలో కేంద్రంలో అంతర్జాలం పని చేయకుండా జామర్లు ఏర్పాటు చేయాలన్నారు. సీసీటీవీలు సజావుగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఉచిత ఆర్టీసీ బస్సులు సజావుగా నడపాలనీ అధికారుల్ని ఆదేశించారు. విద్యార్థులు మధ్యాహ్నం 1.30 లోపు పరీక్ష కేంద్రంలో ఉండేలా ఎప్పటికప్పుడు విద్యార్థులను అప్రమత్తం చేస్తూ ప్రకటనలు చేయాలన్నారు.ఈ పరీక్షకు జిల్లాలో 3,959 మంది అభ్యర్థులు హాజరవుతున్నారనీ పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో 9 కేంద్రాల్లో నీట్ పునఃపరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.బుక్కరాయసముద్రం మండలం జంతులూరు గ్రామం వద్దనున్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆన్ ఆంధ్ర ప్రదేశ్ అనంతపురం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ (ఆర్ట్స్ కాలేజ్) వద్దనున్న గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ బాయ్స్, 3. నగరంలోని ఇంజనీరింగ్ కాలేజీ రోడ్ లో ఉన్న గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, 4. అనంతపురం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అనంతపురం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, జేఎన్టీయూ ఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( అటోనమస్), 5. అనంతపురం నగరంలోని ఆర్టీవో ఆఫీస్ వద్దనున్న కేఎస్ఎన్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, 6. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో, 7. అనంతపురం నగరంలోని శ్రీ సాయిబాబా నేషనల్ డిగ్రీ కాలేజ్లో, 8. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్దనున్న పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయాలో, 9. గుత్తి టౌన్ మరియు మండలంలోని కర్నూల్ రోడ్ లో ఉన్న గుత్తి పోలీస్ స్టేషన్ వద్దనున్న జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ లో నీట్ పునఃపరీక్ష జరుగుతుందన్నారు. అనంతపురం నగరంలో 7 కేంద్రాల్లో, గుత్తి పట్టణంలో 2 కేంద్రాల్లో నీట్ పునఃపరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షకు జిల్లా యంత్రాంగం తరుపున జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోలని నోడల్ ఆఫీసర్ గా నియమించామన్నారు. అభ్యర్థులు ఈ-అడ్మిట్ కార్డ్ తో పాటు ప్రభుత్వంచే గుర్తింపబడిన ఏదో ఒక గుర్తింపు కార్డుతో పరీక్షకు హాజరు కావాలన్నారు. నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు గతం కంటే 15 నిమిషాలు అదనపు సమయం ఇవ్వడం జరిగిందన్నారు. పేపర్ లీకేజీ కారణాల దృష్ట్యా కేంద్ర బలగాల ఎస్కార్ట్, జిల్లా పోలీస్ బందోబస్తు మధ్య క్వశ్చన్ పేపర్, జవాబు పత్రాలు తరలించడం జరుగుతుందని, అన్ని కేంద్రాల్లో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, 144 సెక్షన్ అమలుకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. నీట్ పునఃపరీక్ష కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు.

## మొహరం పండుగను ప్రశాంతంగా నిర్వహించాలి: ఎస్ఐ సోమశేఖర్



బత్తలపల్లి,:మొహరం పండుగను శాంతియుతంగా, సామరస్య వాతావరణంలో నిర్వహించుకోవాలని బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ ప్రజలకు సూచించారు. శనివారం లింగారెడ్డిపల్లె, ముస్తూరు, అనంతసాగరం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొన్న ఆయన పండుగ సందర్భంగా శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పండుగ పేరుతో ఎలాంటి గొడవలు, వివాదాలు లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. గ్రామ ప్రజలందరూ పరస్పర సహకారంతో మొహరం వేడుకలను విజయవంతంగా నిర్వహించి మత సామరస్యాన్ని చాటాలని కోరారు.సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలు, ఫేక్ సందేశాలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు పంపవద్దని సూచించారు. విద్వేషపూరిత పోస్టులు, సందేశాలు లేదా వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు పోలీసు శాఖకు సహకరించి మొహరం పండుగను ప్రశాంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ గ్రామ సభల్లో కానిస్టేబుల్ రామలింగంతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

## ఓడిసి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన



ఓబులదేవరచెరువు, : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలుపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డితో కలిసి శుక్రవారం ఓబులదేవరచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీ కేంద్రాన్ని పరిశీలించిన వారు.. వంట గది పరిశుభ్రత, వంట విధానం, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందుతోందా లేదా అనే విషయాన్ని వంట సిబ్బంది, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై నమ్మకం కలిగించేందుకు కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి స్వయంగా విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలు తీరుపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతిరోజూ పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజనాన్ని ముందుగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యతో పాటు వారి ఆరోగ్యం, శారీరక ఎదుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీపీఓ సమత, ఐసీడీఎస్ పీడీ ప్రమీల, ఓడిసి ప్రత్యేక అధికారి (బీసీ సంక్షేమ అధికారి) రాజేంద్ర కుమార్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో, పారిశుద్ధ్య సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా.. అన్నదాత సుఖీభవ తొలి విడత నిధుల విడుదల



విడపనకల్లు,: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం వి.కొత్తకోట గ్రామంలో నిర్వహించిన "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం 2026-27 తొలి విడత ఆర్థిక సహాయం విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం కింద తొలి విడతగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.3,000 చొప్పున మొత్తం రూ.3,125 కోట్ల ఆర్థిక సహాయాన్ని జమ చేస్తున్నట్లు వెల్లడించారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.రైతు కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణపై విస్తృత అవగాహన కల్పించాలి: జిల్లా ఎస్పీ పి. జగదీష్



అనంతపురం ,: జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా శనివారం ఆయన తన కార్యాలయంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' (చీవీదీూ) పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, ముఖ్యంగా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడం అత్యంత అవసరమన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా వారిని చైతన్యపరచేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు.జూన్ 26న జిల్లావ్యాప్తంగా అవగాహన ర్యాలీలు, సదస్సులు, విద్యార్థులతో ప్రతిజ్ఞా స్వీకార కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రజలు కూడా మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ వలి భాష, ఈగల్ సెల్ సబ్ఇన్స్పెక్టర్ హనుమంతు, ఎన్ఎంబీఏ (దివ్యాంగుల సంక్షేమ శాఖ) అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి




నార్పల,(జన తరంగం):స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నార్పల మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి సందర్శించి పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని వంటగది, వాష్‌రూమ్‌లు, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో స్వయంగా పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే వారు చదివే, ఆడుకునే, భోజనం చేసే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత ఆరోగ్యానికి తొలి మెట్టు అని పేర్కొన్నారు. పిల్లలకు పోషకాహారంతో పాటు పరిశుభ్రత అలవాట్లను చిన్న వయసు నుంచే నేర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అంగన్వాడీ చిన్నారులతో కలిసి భోజనం చేసి, వారికి స్వయంగా వడ్డించడం ఎంతో ఆనందంగా అనిపించిందన్నారు.అనంతరం ప్రజలతో కలిసి పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు. ఇల్లు, పాఠశాల, గ్రామం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా ఉండడం, ఇతరులను కూడా పరిశుభ్రతపై చైతన్యపరచడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు.పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు. స్వచ్ఛమైన గ్రామాలు, ఆరోగ్యవంతమైన కుటుంబాలు, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



కళ్యాణదుర్గం ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజావేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నేతలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి భువనేశ్వరి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ల లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్లు కోనంకి అమరబిందు, మహాలక్ష్మి, ప్రియదర్శిని, అరుణకుమారి, మమత, అనసూయతో పాటు మహిళా నేతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ మరియు ఆలూరు టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ





హొళగుంద శివసూర్య న్యూస్ :కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలూరులో నిర్వహించిన "రెండేళ్ల విజయోత్సవ సభ అనంతరం, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీ గుడిసె కృష్ణమ్మ గారు హాజరై జ్యోతి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ గారు మరియు టీడీపీ యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్ గారు కలిసి గుడిసె కృష్ణమ్మ గారిని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ వైకుంఠం శివప్రసాద్ గారిని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ గారు శాలువాతో ఘనంగా సన్మానించి, పార్టీ అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు.అనంతరం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ గారు, టీడీపీ సీనియర్ నాయకులు పంపతి గారు, యరిస్వామి గారు మరియు నాయకులు కలిసి శ్రీమతి వైకుంఠం జ్యోతి గారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, పూలహారాలతో ఘనంగా సన్మానిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జనహితం కోసం నిరంతరం కృషి చేస్తున్న వైకుంఠం జ్యోతి గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

## --ఎస్‌బీఐ యూనియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ఎమ్మిగనూరు,శివసూర్య,జూన్ 20 :ఎస్‌బీఐ యూనియన్ నాయకుడు కామ్రేడ్ తారకనాథ్ 22వ వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్బిఐ ఎమ్మిగనూరు, కోసిగి, గోనేగండ్ల మూడు బ్రాంచ్ మేనేజర్ ల ఆధ్వర్యంలో ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ నందు శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా 80 మంది పైగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కామ్రేడ్ తారకనాథ్ కార్మిక హక్కుల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని



పేర్కొన్నారు.రక్తదానం చేసిన దాతలకు నిర్వాహకులు అభినందనలు తెలియజేసి, రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో కామ్రేడ్ తారకనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఉద్యోగులు రమేష్ సాగర్ వసంత, రాజేశ్వరి,పవన్ కుమార్,మహేష్, మహేష్ కుమార్,రాజశేఖర్, నరసప్ప,వివేకనంద స్వామి స్వచ్ఛంద సంస్థ సభ్యులు తిరుమలు,ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ భార్గవి, దొరబాబు, అశోక్, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

శివసూర్య
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704


# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, మరియు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్




శ్రీ సత్యసాయి జిల్లా,కదిరి మున్సిపల్ ఆఫీస్ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, మరియు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు పారిశుధ్య వీల్ బారోస్ లు పంపిణీ చేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ ,మున్సి పల్ సిబ్బంది,అధికారులు,టీడీపి నాయకులు , పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తికి తీవ్ర గాయాలు



బత్తలపల్లి,:విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన ఓ వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన ఘటన శనివారం బత్తలపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.బత్తలపల్లి పోలీసుల వివరాల ప్రకారం, బత్తలపల్లి లోని శాంతినగర్‌కు చెందిన బెస్త ప్రభాకర్ కొంతకాలంగా బత్తలపల్లి తాడిపత్రి రోడ్డులో ఉన్న ఓ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. విధుల్లో ఉండగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి విద్యుత్ వైర్లు తెగిపోయాయేమోనని పరిశీలించే ప్రయత్నం చేశాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో అతను తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలో పడిపోయాడు. దీనిని గమనించిన సహచరులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుడిని వెంటనే ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు.బాధితుడి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# ప్రతిరోజూ యోగా చేయడం వల్ల అనారోగ్యం దరిచేరదు: ప్రధానోపాధ్యాయుడు మిడతల లక్ష్మీనారాయణ



బత్తలపల్లి,: ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల అనారోగ్యం దరిచేరదని శ్రీజ్యోతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మిడతల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక శ్రీజ్యోతి హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని నిత్యజీవితంలో అలవర్చుకోవాలని సూచించారు. వజ్రాసనం, వృక్షాసనం, తాడాసనం, అర్థచక్రాసనం వంటి యోగాసనాలు చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా ఎంతో ఉపయోగకరమని, అనేక అనారోగ్య సమస్యలను యోగా ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు.అనంతరం విద్యార్థులతో వివిధ యోగాసనాలు చేయించి వాటి ప్రయోజనాలను వివరించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ప్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు.

# వికలాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ



మడకశిర:మడకశిర నియోజకవర్గంలోని వికలాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా పంపిణీ చేశారు. సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేతుల మీదుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన 27 మంది వికలాంగ విద్యార్థులకు వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, వాకర్లు, సెరిబ్రల్ పాల్సీ కుర్చీలు తదితర ఉపకరణాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ, వికలాంగ విద్యార్థుల విద్యాభివృద్ధి మరియు వారి దైనందిన జీవితాన్ని సులభతరం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. వసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలల కమిషన్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, మాజీ కౌన్సిలర్ ఉమాశంకర్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మండల అధ్యక్షులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ సంబరాలు ఘనంగా నిర్వహణ

## రూ.29.13 కోట్ల ఆర్థిక సాయాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు

## 43,300 మంది రైతులకు భారీ లబ్ధి



రొళ్ల,: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యమని మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు అన్నారు. శనివారం మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల మండల కేంద్రంలో నిర్వహించిన “అన్నదాత సుఖీభవ” కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మడకశిర నియోజకవర్గ పరిధిలోని 43,300 మంది రైతు లబ్ధిదారులకు రూ.29.13 కోట్ల ఆర్థిక సాయాన్ని నేరుగా అందజేయడం జరిగిందన్నారు.రైతులకు అందుతున్న ఈ ఆర్థిక సహాయం వ్యవసాయ పెట్టుబడులకు, జీవనోపాధి మెరుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల పాలనలో దెబ్బతిన్న వ్యవసాయ రంగాన్ని పునరుద్ధరిస్తూ, ప్రతి రైతు కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యుడు శ్రీనివాసమూర్తి, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వివిధ మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి

### నేర నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయండి..

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



పెనుకొండ : పెనుకొండలోని ఎన్ గార్డెన్ కన్వెన్షన్ హాల్ జిల్లాలోని అన్ని సబ్‌డివిజన్ల పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు నాణ్యత, నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టాలన్నారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రతి కేసులో



నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిర్దేశిత గడువులోపు దర్యాప్తులు పూర్తి చేసి చట్టపరమైన చర్యలు సమర్థవంతంగా చేపట్టాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో కేసులు, హత్యలు, హత్యాయత్నాలు, ఆస్తి నేరాలు మరియు రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో పటిష్టమైన చార్జిషీట్లు దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. కీలక కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.దొంగతనాలు, దోపిడీ కేసుల్లో నిందితులను త్వరగా గుర్తించి అరెస్టు చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తులను బాధితులకు తిరిగి అందించే చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారులు మరియు ప్రధాన రహదారులపై వాహన తనిఖీలు ముమ్మరం చేసి అనుమానితుల కదలికలపై నిఘా పెంచాలని, సీసీ కెమెరాలు భద్రతకు రక్షణ కవచంనేరాల నివారణ, ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంటూ, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, గ్రామాలు, పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను చైతన్యపరచాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. సైబర్ నేరాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సైబర్ మోసాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, డిజిటల్ ఆర్థిక నేరాలపై గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణా, గంజాయి తదితర మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం వంటి చర్యలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో గస్తీ, పెట్రోలింగ్ ముమ్మరం చేసి దేవాలయాలు, బ్యాంకులు, ఏటీఎంలు మరియు ఇతర ముఖ్య ప్రాంతాల్లో భద్రతా పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఆదేశించారు. వివిధ నేర కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ, ప్రజా భద్రత కార్యక్రమాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రాలు మరియు నగదు రివార్డులు అందజేశారు. ప్రశంసలు అందుకున్న వారిలో గోరంట్ల సీఐ శేఖర్, కదిరి అర్బన్ సీఐ నారాయణరెడ్డి, ధర్మవరం వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప, కదిరి రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, హిందూపురం వన్టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు , సీకేపల్లి ఎస్ఐ సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లు అంకిత సురాన, కె.వి మహేష్ ,డీఎస్పీలు నరసింగప్ప, శివనారాయణస్వామి, ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ, డీటీఆర్బీ, సైబర్ సెల్ సీఐలు నరేందర్ రెడ్డి ,లక్ష్మీకాంత్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి,జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.



చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనలో రైతులకు అందుతున్నంత ఆర్థిక సాయం ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కెంచానపల్లిలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విస్తృతంగా పనిచేస్తోందన్నారు. ఒక్క రాయదుర్గం నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు 42 వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా రూ.91.75 కోట్లు అందించామని, తాజాగా మరో రూ.28.8 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.ఇవే కాకుండా డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీల కింద రూ.40 కోట్లు, వ్యవసాయ అనుబంధ సంస్థల ద్వారా సబ్సిడీల రూపంలో మరో రూ.30 కోట్లు రైతులకు అందాయని చెప్పారు. మొత్తంగా నియోజకవర్గ రైతులకు సుమారు రూ.200 కోట్ల మేర ప్రభుత్వ సహాయం చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక ఒత్తిడులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వివిధ రూపాల్లో ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. రైతు సంక్షేమంతో పాటు పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ... దీపం పథకం కింద ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పథకం కింద చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు “ఇంటింటికి వెళ్ళే” కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. రైతులు ముందస్తు జాగ్రత్తగా తక్కువ ఖర్చు, నీటితో సాగయ్యే కంది, ఆముదం, కొర్ర, జొన్న, ఉలవ వంటి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీరు, అధిక పెట్టుబడి అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకపోవడం మంచిదని గుర్తు చేశారు. ప్రజలకు మంచి పాలన అందిస్తున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం కొనసాగాలని కోరారు. కనీసం 15 ఏళ్ల పాటు ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశం కల్పిస్తూ నిండు మనసుతో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు,మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి,వైస్ ఛైర్మన్ ధానవేంద్ర, పోట్ల రవి, ఎర్రిస్వామి, సిద్ధప్ప, కాటా వెంకటేశులు,మురళి,తిమ్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహణ




కళ్యాణదుర్గం జనతరంగం స్థానిక ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. హర్షలత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు తమ నివాస ప్రాంతాల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ ఈ నెల థీమ్ అయిన ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ ను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత, చెత్త రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని, తడి చెత్త--పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి కళాశాల పరిసరాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాధాన్యంపై కూడా చర్చించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కె. శ్రీధర్, కె. రవిశంకర్, అధ్యాపకులు సూర్యనాగిరెడ్డి, శ్యాంప్రసాద్, చాముండేశ్వరి, ప్రభావతి, రాధాకృష్ణ, చక్రవర్తి, గోపి, పీడీ జయరామప్పతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పయ్యావుల ప్రజాదర్బార్‌లో వినతుల వెల్లువ

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం రామ్‌నగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన “ప్రజా దర్బార్” కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు తమ సమస్యలను మంత్రికి వివరించి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజల సమస్యలను స్వయంగా ఆలకించి, వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ల వంటివని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

# ప్రసన్నాయనపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర



అనంతపురం, :ప్లాస్టిక్ నిర్మూలన మరియు స్వచ్ఛ గ్రామాల ఏర్పాటు ప్రజలందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ లోని ప్రసన్నాయనపల్లి గ్రామంలో “ప్లాస్టిక్ రహిత సమాజం మరియు ఆపరేషన్ క్లీన్ స్వీప్” అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ సంపద తయారీ కేంద్రంలో తయారైన వర్మీ కంపోస్టును అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా గ్రామంలోని రైతులకు అమ్మకాలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గ్రామంలో పనిచేసే పారిశుధ్య కార్మికులు చెత్త సేకరణకు వారు వెళ్లే సమయాన్ని తెలియజేస్తూ షెడ్యూల్ ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజం అనే అంశంపై మహిళలతో నిర్వహించబడిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్లాస్టిక్ నిర్మూలనలో, వాడకం తగ్గించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ర్యాలీ ద్వారా సచివాలయం వద్దకు వచ్చి అక్కడ జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో కూడా 200 మొక్కలు చొప్పున నాటాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తదనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన అనేది ఒకరి చేత కాదని, మహిళలు, ప్రజలు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తూ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రయత్నం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు చాలా శక్తివంతమైన పాత్ర పోషించాలని, ప్లాస్టిక్ నిర్మూలనకు విశేషంగా కృషి చేయాలని, ఎవరూ కూడా ప్లాస్టిక్ ఉపయోగించరాదని, వాడకాన్ని క్రమక్రమంగా తగ్గించి పూర్తిగా నిర్మూలించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్నాయనపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని మహిళలకు సూచించగా, వారు కూడా రెండు నెలల లోపు గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిర్మూలిస్తామని మహిళలు తెలిపారు. ఆ తర్వాత స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ అందరి చేత చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించి, మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నాగరాజు నాయుడు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యతోనే ఆదర్శ సమాజ నిర్మాణం సాధ్యం: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.



సమాజం పట్ల బాధ్యత, విలువలు, సామాజిక చైతన్యంతో కూడిన సంపూర్ణమైన విద్యను విద్యార్థులకు అందించినప్పుడే ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గుమ్మఘట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో లెనిన్ బాబు సారథ్యంలో చేపడుతున్న “విలువల బడులు” కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒక విద్యార్థిని కేవలం చదువులోనే కాదు, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరుడిగా తీర్చిదిద్దడమే విద్య యొక్క అసలు లక్ష్యమన్నారు. అలాంటి విద్యార్థులు తయారైతేనే భవిష్యత్ తరాలకు మంచి సమాజాన్ని అందించే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యతో పాటు పర్యావరణం పై అవగాహన, నైతిక విలువలు పెంపొందించేలా లెనిన్ బాబు ఇదివరకే అనేక కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నారన్నారు. తనకున్న విజ్ఞానాన్ని, సమాజానికి ఉపయోగపడాలనే సంకల్పంతో నిత్యం తపన పడుతున్న ఆయన సేవలు ఆదర్శనీయమన్నారు. అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయస్సు, అభివృద్ధికి ఆయన పాటుపడుతున్నారన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న లెనిన్ బాబుకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులను విలువలు కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించ గలిగితే అంతకంటే గొప్ప ఆస్తి మరొకటి ఉండదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, లక్ష్యసాధనతో చదువుకుంటేనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రయోజకులవుతారని పేర్కొన్నారు. చదువుతో పాటు సమాజం పట్ల గౌరవం, బాధ్యత, సేవాభావం కూడా అలవర్చుకోవాలని సూచించారు. మంచి వ్యక్తిత్వంతో ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలవ సన్నన్న, మాజీ కన్వీనర్ గిరిమల్లప్ప,సదాశివ,మాజీ సర్పంచ్ నాగరాజు, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో - ఇండియా బ్లాక్' కీలక సమావేశం




న్యూఢిల్లీ : ప్రతిపక్ష 'ఇండియా' బ్లాక్ సోమవారం న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైంది. వామపక్ష నేతలు జాన్ బ్రిట్టాస్, దీపాంకర్ భట్టాచార్య, పి. సంతోష్ కుమార్ సహా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా , పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ, బీహార్ ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్ మాజీ సిఎం, టిఎంసి అధ్యక్షురాలు మమతా బెనర్జీ తో పాటు టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా సమావేశానికి హాజరయ్యారు. శివసేన (యుబిటి) అధినేత ఉద్ధవ్ థాకరే వర్చువల్ విధానంలో ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఇటీవల తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టివికె)తో కాంగ్రెస్ చేతులు కలిపి, డిఎంకెతో ఉన్న దీర్ఘకాల భాగస్వామ్యానికి ముగింపు పలకడంతో .. ఈ సమావేశానికి స్టాలిన్ దూరంగా ఉన్నారు. అయితే, తమిళనాడుకు చెందిన విదుతలై చిరుతైగళ్ కచ్చి (వీసీకే) అధ్యక్షుడు తోల్ తిరుమావళవన్, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్‌పి) ఎంపీ ఎన్‌కె ప్రేమచంద్రన్ ఈ భేటీకి హాజరయ్యారు. ఇండియా బ్లాక్ సమావేశాన్ని చూసి బిజెపి భయపడుతోందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కె.సి.వేణుగోపాల్ పేర్కొన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తనకు అటువంటి పోస్టర్లు కనిపించలేదని కొట్టిపారేశారు. బిజెపి రాజకీయ ఆధిపత్యాన్ని ఎదుర్కొనే వ్యూహాలతో పాటు, కూటమిలోని అంతర్గత విభేదాల పరిష్కారానికి కూడా ఈ సమావేశం అత్యంత కీలకంగా మారనుంది. పశ్చిమ బెంగాల్‌లో టిఎంసి ఓటమి తర్వాత ఈ భేటీ జరగడం గమనార్హం. కేరళ అసెంబ్లీ ఎన్నికల సమయంలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్ డి ఎఫ్)కు వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలను ఈ సమావేశంలో ఎండగడతామని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు వామపక్షాలకు బిజెపితో పొత్తు ఉందంటూ కాంగ్రెస్ అధిష్టానం వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు. పరస్పర గౌరవం, విశ్వాసం లేనప్పుడు ఐక్య ఉద్యమాన్ని నిర్మించడం సాధ్యం కాదని ఆయన అన్నారు. 'దేశాన్ని కాపాడండి, బిజెపి హటావో' అనే ఉమ్మడి లక్ష్యంతో ఏర్పడిన ఇండియా బ్లాక్ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తామని రాజా తెలిపారు. కేరళ ఎన్నికల సమయంలో తమ నాయకత్వంపై జరిగిన 'వ్యవస్థాగత ప్రచారం'పై సిపిఐ(ఎం) సైతం అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే ఇండియా బ్లాక్ ఐక్యతను కాపాడేందుకు ఎంపీ జాన్ బ్రిట్టాస్‌ను సమావేశానికి పంపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత నాయకుడు జైరామ్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కీలక సమావేశానికి మొత్తం 23 రాజకీయ పార్టీలు హాజరవుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. పార్టీల మధ్య కొన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నాయనే ఊహాగానాలను కొట్టిపారేస్తూ.. ఇండియా బ్లాక్ ఐక్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# కిమ్‌తో జిన్‌పింగ్ చర్చలు



బీజింగ్ : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్–ఉన్‌తో చర్చలు జరిపేందుకు సోమవారం ప్యాంగ్‌యాంగ్‌కు చేరుకున్నారని చైనా జిన్హువా వార్తా సంస్థ నివేదించింది. ఇరు నేతలు ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక స్నేహాన్ని కొనసాగించడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత అభివృద్ధి చేసే దిశలో చర్చలు జరగనున్నాయని జిన్హువా వార్తా సంస్థ వెల్లడించింది. దాదాపు ఈ ఏడేబీజింగ్ : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్–ఉన్‌తో చర్చలు జరిపేందుకు సోమవారం ప్యాంగ్‌యాంగ్‌కు చేరుకున్నారని చైనా జిన్హువా వార్తా సంస్థ నివేదించింది. ఇరు నేతలు ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక స్నేహాన్ని కొనసాగించడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత అభివృద్ధి చేసే దిశలో చర్చలు జరగనున్నాయని జిన్హువా వార్తా సంస్థ వెల్లడించింది. దాదాపు ఈ ఏడేళ్లలో తొలిసారి జిన్‌పింగ్ ఉత్తరకొరియా పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 2024లో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉత్తరకొరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు నేతలు రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశారు. ళ్లలో తొలిసారి జిన్‌పింగ్ ఉత్తరకొరియా పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 2024లో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉత్తరకొరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు నేతలు రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశారు.

# టెలివిజన్ ఇంటర్వ్యూ మధ్యలోనే వెళ్లిపోయిన ట్రంప్..



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎన్ బి సి వారి –మీట్ ది ప్రెస్' టెలివిజన్ ఇంటర్వ్యూ నుండి మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. 2020 అధ్యక్ష ఎన్నికలపై ట్రంప్ చేసిన ఆరోపణలపై మోడరేటర్ క్రిస్టెన్ వెల్కర్ ఆధారాలు చూపించాలని కోరారు. దీంతో ట్రంప్ సమాధానమివ్వకుండా ఆగ్రహిస్తూ.. మైక్ ను విసిరిగొట్టి, మీడియా, యాంకర్ పై విరుచుకుపడ్డారు. మీడియా నిజాయితీ లేనిదని, నకిలీ, నీచమైన, వక్రబుద్ధి గల మీడియా అని, మీరు అవినీతిపరులే అంటూ అక్కడి నుండి విసురుగా వెళ్లిపోయారు.

వివరాల ప్రకారం.. ఎన్ బి సి ఛానెల్ లో ప్రసారమయ్యే మీట్ ది ప్రెస్ కార్యక్రమం కోసం యాంకర్ క్రిస్టెన్ వెల్కర్ ట్రంప్ ను ఇంటర్వ్యూ చేశారు. ఆయుధీకరణ నిరోధక నిధిని సమర్థిస్తూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఈ వివాదం ప్రారంభమైంది. ఇంటర్వ్యూలో ట్రంప్ 2020 ఎన్నికల్లో, కాలిఫోర్నియా ఎన్నికల్లో ఓట్ల లెక్కింపులో రిగ్గింగ్ జరిగిందని ట్రంప్ ఆరోపించారు. నాలుగు రోజులు గడిచినా ఫలితాలు వెల్లడించలేదని, ఎన్నికల్లో మోసం జరిగిందని అన్నారు. బైడెన్ ప్రభుత్వం అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు ఆయుధీకరణ నిరోధక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ నిధి కోసం ఒక కమిటీని నియమిస్తామని, అందులో ఎవరైనా సభ్యులుగా ఉండవచ్చని అన్నారు. అన్యాయంగా చాలా మందిని జైలుకు పంపారని, వారి జీవితాలను నాశనం చేశారని అన్నారు. ఈ వాదనలను సమర్తించడానికి ఎటువంటి ఆధారాలు సమర్థించలేదని వెల్కర్ సవాలు చేశారు. తాత్కాలిక అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచే, ఆ నిధి భవిష్యత్తు గురించి ప్రశ్న అడుగుతుండగా.. ట్రంప్ అడ్డుపడ్డారు. బలమైన ఆధారాలు ఉన్నాయని, ఎన్నికల్లో మోసం జరిగిందని, అది అక్రమ ఎన్నిక అని అన్నారు. ఇప్పుడు కాలిఫోర్నియాలోనూ మళ్లీ ఇదే జరుగుతోందని అన్నారు. కాలిఫోర్నియాలో రిపబ్లికన్లు బాగా రాణిస్తున్నారని వెల్కర్ బదులిచ్చారు. ఎన్నికల్లో మోసం జరిగిందని, అది అక్రమ ఎన్నిక అని అన్నారు. ఎన్నికల అధికారులు, టెలివిజన్ నెట్ వర్క్, జర్నలిస్టులు నిజాయితీ పరులు కాదని ట్రంప్ ఆరోపించారు. మీట్ ది ప్రెస్ మోసపూరితమైనది, ఎబిసి, సిబిఎస్, సిఎన్ ఎన్ అన్నీ అవినీతిపరమైనవేనని, మీరు అవినీతిపరులే అంటూ మైక్రోఫోన్ ను తీసి ఇంటర్వ్యూ నుండి వెళ్లిపోయారు. ఈ ఇంటర్వ్యూ కోసం తాను విస్కాన్సిన్కు వచ్చానని ఇంటర్వ్యూ పూర్తి చేయాలని వెల్కర్ కోరారు. మీకు తగినంత సమయం ఇచ్చానని, మీరు పత్రికా రంగాన్ని సరిదిద్దు కోవాలని అక్కడి నుండి వెళ్లిపోయారు.

# గాడ్జిల్లా వచ్చేస్తోంది! భారత్‌పై దాని నీడ పడితే..



గాడ్జిల్లా సముద్రం నుంచి బయటకు వస్తే నగరాలు వణికిపోతాయి. ఎందుకంటే అది సృష్టించే విధ్వంసం కనీవినీ ఎరుగని రీతిలో ఉంటుంది. అది సినిమా కథ. కానీ ఇప్పుడు పసిఫిక్ మహాసముద్రంలో రూపుదిద్దుకుంటున్న 'గాడ్జిల్లా' మాత్రం సైంటిస్టులను సైతం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచం మొత్తం దానివైపు చూస్తుంటే.. భారత్‌కు మాత్రం మరో భయం వెంటాడుతోంది. ఎందుకంటే ఈ దాని నీడ గనుక పడితే జరిగిన నష్టం.. పెను సంక్షోభానికి దారి తీస్తుంది కాబట్టి!. వాతావరణ ప్రపంచంలో ప్రస్తుతం ఒక్కటే చర్చ నడుస్తోంది. అదే "గాడ్జిల్లా ఎల్ నినో". సాధారణంగా రెండు నుంచి ఏడు సంవత్సరాలకు ఒకసారి కనిపించే ఎల్ నినో ఈసారి.. అసాధారణంగా బలపడే సంకేతాలు ఇస్తోంది. ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ), యూరప్‌కు చెందిన ప్రముఖ వాతావరణ అంచనా కేంద్రాలు విడుదల చేసిన తాజా నివేదికలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని నీటి ఉష్ణోగ్రతల్లో సంభవించే మార్పు. సాధారణంగా పసిఫిక్‌లో వీచే ట్రేడ్ విండ్స్ వేడి నీటిని ఆసియా వైపు నెట్టేస్తుంటాయి. కానీ ఎల్ నినో సమయంలో ఆ గాలులు బలహీనపడతాయి. ఫలితంగా వేడి నీరు మధ్య, తూర్పు పసిఫిక్ వైపు వ్యాపిస్తుంది. ఈ ఒక్క మార్పు ప్రపంచ వాతావరణ వ్యవస్థ మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా గమనించే "నినో–3.4" ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు ఇప్పటికే సాధారణం కంటే 0.9 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదయ్యాయి. ఎల్ నినో ప్రకటించేందుకు అవసరమైన 0.5 డిగ్రీల పరిమితిని ఇది దాటేసింది. డిసెంబర్ నాటికి ఈ వ్యత్యాసం 3 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ వరకు చేరే అవకాశం ఉందని యూరోపియన్ ఫోర్‌కాస్ట్ మోడళ్లు సూచిస్తున్నాయి. అదే జరిగితే 1997–98, 2015–16 సూపర్ ఎల్ నినో రికార్డులు బద్దలయ్యే అవకాశం ఉంది. అందుకే దీనికి "గాడ్జిల్లా ఎల్ నినో" అనే పేరు పెట్టారు. గాడ్జిల్లాలా.. ఈ ఎల్ నినో కూడా ప్రపంచ వాతావరణ వ్యవస్థపై భారీ ప్రభావం చూపవచ్చని భావించి ఆ పేరు పెట్టారు.

భారత్‌పైనే ఎక్కువ ఎందుకు?

గాడ్జిల్లా ఎల్‌నినో గురించి భారత్ ఎక్కువగా ఆందోళన చెందడానికి బలమైన కారణాలే ఉన్నాయి. దేశంలో ఏడాది మొత్తం కురిసే వర్షాల్లో దాదాపు 70 శాతం నైరుతి రుతుపవనాల ద్వారానే వస్తుంది. వ్యవసాయ భూముల్లో సగానికి పైగా ఇప్పటికీ వర్షాధారంగానే సాగవుతున్నాయి. అందుకే వర్షాకాలంలో చిన్న మార్పు వచ్చినా దాని ప్రభావం కోట్లాది మంది రైతులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై నేరుగా పడుతుంది. సాధారణంగా ఎల్‌నినో సమయంలో పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో వర్షాలను తీసుకొచ్చే గాలి ప్రవాహాలు తూర్పు వైపుకు మళ్లుతాయి. దీంతో భారత ఉపఖండానికి చేరాల్సిన తేమ తగ్గిపోతుంది. ఫలితంగా రుతుపవనాలు బలహీనపడటం, సాధారణం కంటే తక్కువ వర్షాలు నమోదవడం జరుగుతుంది. ఇప్పటికే భారత వాతావరణ శాఖ ఈ ఏడాది వర్షపాతం సాధారణ స్థాయి కంటే తక్కువగా ఉండొచ్చని అంచనా వేసింది. 1971–2020 మధ్యకాల సగటుతో పోలిస్తే ఈసారి కేవలం 90 శాతం వర్షపాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అంతేకాదు, లోటు వర్షాలు నమోదయ్యే అవకాశం 60 శాతం వరకు ఉందని హెచ్చరించింది. అయితే సమస్య కేవలం వర్షాలు తగ్గడమే కాదు. వర్షాలు తగ్గితే ముందుగా దెబ్బతినేది వ్యవసాయ రంగం. వరి, పత్తి, మొక్కజొన్న, పప్పుధాన్యాల వంటి పంటల దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంటుంది. రైతుల ఆదాయం పడిపోవచ్చు. భూగర్భ జలాల నిల్వలు తగ్గవచ్చు. జలాశయాలు పూర్తిస్థాయిలో నిండకపోతే తాగునీటి, సాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. దీని ప్రభావం చివరికి సాధారణ ప్రజలపై కూడా పడుతుంది. పంటల ఉత్పత్తి తగ్గితే కూరగాయలు, ధాన్యాలు, పప్పులు వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. ఆహార ద్రవ్యోల్బణం పెరిగితే దేశ ఆర్థిక వ్యవస్థపైనా ఒత్తిడి పెరుగుతుంది. అందుకే శాస్త్రవేత్తలు గాడ్జిల్లా ఎల్‌నినోను కేవలం వాతావరణ ఘటనగా కాకుండా.. వ్యవసాయం, ఆహార భద్రత, ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేసే కీలక పరిణామంగా చూస్తున్నారు.

గతం ఏం చెబుతోందంటే..

1997–98లో ప్రపంచం అత్యంత శక్తివంతమైన ఎల్ నినోను చూసింది. 2015–16లో మరోసారి సూపర్ ఎల్ నినో నమోదైంది. ఆ సమయంలో భారత్‌లో సాధారణం కంటే కేవలం 86 శాతం వర్షపాతం మాత్రమే నమోదైంది. పలు రాష్ట్రాలు కరువు బారిన పడ్డాయి. వ్యవసాయ దిగుబడులు తగ్గాయి. ఆహార ద్రవ్యోల్బణం పెరిగింది. అయితే అప్పట్లో భారత్‌కు ఒక రక్షణ కవచం లభించింది. అదే ఇండియన్ ఓషన్ డైపోల్ . 1997లో బలమైన పాజిటివ్ ఐఓడి ప్రభావంతో ఎల్ నినో దెబ్బ కొంతవరకు తగ్గింది. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఐవోడీ తటస్థ స్థితిలోనే ఉండే అవకాశం ఉందని అంచనాలు చెబుతున్నాయి. అంటే ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించే సహజ మిత్రుడు ఈసారి భారత్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. ఎల్ నినోను భారత్ వర్షాకాలానికి విలన్‌గా భావిస్తే.. ఐవోడీని హీరోగా చెప్పొచ్చు. ఎల్ నినో వల్ల తగ్గే వర్షాలను కొంతవరకు భర్తీ చేసి, దేశాన్ని కరువు ముప్పు నుంచి కాపాడే శక్తి దీనికి ఉంటుంది. అదెలాగంటే.. ఎల్ నినో వల్ల భారత్‌లో వర్షాలు తగ్గే ప్రమాదం ఉంటుంది. అలాంటి సమయంలో భారత మహాసముద్రంలో ఏర్పడే ఐవోడీ వాతావరణ పరిస్థితి కొన్నిసార్లు రక్షకుడిలా పనిచేస్తుంది. ఇది అనుకూలంగా ఉంటే ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించి, భారత్‌కు అదనపు వర్షాలు కురిసేలా సహాయపడుతుంది.

ప్రపంచంపై ప్రభావం..

అలాగని గాడ్జిల్లా ఎల్ నినో ప్రభావం భారత్‌కే పరిమితం కాదు. ఆస్ట్రేలియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లలో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. కొన్ని ప్రాంతాల్లో అడవి మంటలు పెరిగే అవకాశం ఉంది. మరోవైపు అమెరికా, పెరూ, ఈక్వెడార్ వంటి దేశాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవించవచ్చు. ప్రపంచ ఆహార ఉత్పత్తి వ్యవస్థ కూడా దెబ్బతినే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పంట దిగుబడులు తగ్గితే ఆహార ధరలు పెరగవచ్చు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న సరఫరా సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

కరువు ఖాయమేనా?

కచ్చితంగా కాదు. ఎల్ నినో ఒక ప్రమాద సంకేతం మాత్రమే. అది తుది ఫలితం కాదు. వర్షాకాలాన్ని ప్రభావితం చేసే ఇతర అంశాలు కూడా ఉన్నాయి. స్థానిక వాతావరణ పరిస్థితులు, సముద్ర ఉష్ణోగ్రతలు, గాలి ప్రవాహాల తీరు వంటి అంశాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అయినా సరే.. ప్రపంచ వాతావరణ నిపుణులు ఇప్పుడు పసిఫిక్‌పై ప్రత్యేక నిఘా పెట్టడానికి కారణం ఉంది. ఎందుకంటే ఇది సాధారణ ఎల్ నినో కాదనే సంకేతాలు కనిపిస్తుండడమే.

# ఆమె ప్రశ్నిస్తే ట్రంప్‌కే కాదు.. ఎవరికైనా చెమట్లు పట్టాల్సిందే!


ఇంటర్వ్యూల ఫార్మాట్ ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. సాధారణ ప్రశ్న.. జవాబుల కంటే కఠిన ప్రశ్నలతో సంచలనాలు రేపే సెషన్లు ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నాయి. అయితే ఎదురుగా డొనాల్డ్ ట్రంప్‌లాంటి నేతల ముందు అడుగు వేయడం అంటేనే చాలా మంది జర్నలిస్టులు జాగ్రత్తపడే పరిస్థితి. కానీ ఆ ఒత్తిడిని లెక్కచేయకుండా ధైర్యంగా కఠిన ప్రశ్నలు వేసిన ఒక జర్నలిస్ట్.. ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారారు. ఇక చాలూ అనుకుంటూ ఆయన్ని ఇంటర్వ్యూ మధ్యలోనే వాకౌట్ చేయించిన.. "ఆమె ఎవరబ్బా?" అనే ప్రశ్న జోరుగా వినిపిస్తోంది.. ఆమె పేరు.. క్రిస్టెన్ వెల్కర్. ఎన్‌బీసీ ఇంటర్వ్యూలో భాగంగా ఆమె ట్రంప్‌ను ఉక్కిరి బిక్కిరి చేశారు. ప్రధానంగా.. 2020 అధ్యక్ష ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగినట్లు ట్రంప్ చేసిన ఆరోపణలపై ఆమె ప్రశ్నలు సంధించారు. ఆధారాలు చూపాలంటూ ఆయన్ని పదే పదే ప్రశ్నించారు. అయితే ఆయన మాత్రం ఆ ప్రశ్నలకు నేరుగా సమాధానం ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారు. కానీ అదే అంశాన్ని ఆమె మళ్లీ మళ్లీ ప్రస్తావించడంతో ఇంటర్వ్యూ వాతావరణం క్రమంగా ఉద్రిక్తంగా మారింది. సారీ డార్లింగ్ అంటూనే.. తీవ్రంగా విమర్శిస్తూ ట్రంప్ విసుగ్గా కోటుకు ఉన్న లాపెల్ మైక్, వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్‌తో పాటే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన తర్వాత అమెరికా మీడియా ప్రపంచంలోనూ, సామాజిక మాధ్యమాల్లోనూ ఒక్కసారిగా దృష్టి మొత్తం క్రిస్టెన్ వెల్కర్ వైపుకే మళ్లింది. క్రిస్టెన్ వెల్కర్ 1976 జూలై 1న అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే వార్తా రంగంపై ఆసక్తి పెంచుకున్న ఆమె, అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చరిత్రను అభ్యసించారు. అనంతరం జర్నలిజాన్ని తన వృత్తిగా ఎంచుకుని స్థానిక టెలివిజన్ ఛానళ్లలో రిపోర్టర్‌గా కెరీర్ ప్రారంభించారు. రిపోర్టింగ్‌లో చూపిన ప్రతిభతో 2010లో ఆమె ఎన్‌బీసీ న్యూస్‌లో చేరారు. అక్కడి నుంచి ఆమె ప్రయాణం వేగంగా ముందుకు సాగింది. వైట్‌హౌస్ కరస్పాండెంట్‌గా నియమితులైన ఆమె, అమెరికా అధ్యక్షుల విదేశీ పర్యటనలు, ఎన్నికలు, జాతీయ భద్రత వంటి అత్యంత కీలక అంశాలను కవర్ చేస్తూ ప్రత్యేక గుర్తింపు



సంపాదించారు. అయితే.. క్రిస్టెన్ వెల్కర్ పేరు అంతర్జాతీయ స్థాయిలో తొలిసారి పెద్దగా వినిపించింది 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో. అప్పటి ట్రంప్––బైడెన్ మధ్య జరిగిన చివరి ప్రత్యక్ష చర్చకు ఆమె సమన్వయకర్తగా వ్యవహరించారు. ఇద్దరు అభ్యర్థులను సమతుల్యంగా ప్రశ్నిస్తూ, చర్చను నియంత్రించిన తీరు ఆమెకు విస్తృత ప్రశంసలు తెచ్చిపెట్టింది. అమెరికాలో అత్యంత ప్రభావవంతమైన రాజకీయ చర్చా కార్యక్రమాల్లో ఒకటైన "మీట్ ద ప్రెస్"కు 2023లో ఆమె హోస్ట్‌గా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమానికి తొలి ఆఫ్రికన్–అమెరికన్ మహిళా హోస్ట్‌గా, రెండో మహిళా యాంకర్‌గా నిలిచి విశేష గుర్తింపు పొందారు. డొనాల్డ్ ట్రంప్‌ను ఆమె ఇంతకు ముందు చాలాసార్లు ఇంటర్వ్యూ చేశారు. ట్రంప్ మాత్రమే కాదు.. గతంలో బరాక్ ఒబామా, కమలా హ్యారిస్, జో బైడెన్.. ఇంకా పలువురు టాప్ డెమోక్రటిక్, రిపబ్లికన్ లీడర్‌లను ఆమె తనదైన శైలి ప్రశ్నలతో ఇబ్బంది పెట్టారు. ఆమె ప్రశ్నించే విధానం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఎవరు అధికారంలో ఉన్నా వెనక్కి తగ్గకుండా ప్రశ్నలు వేయడం, సమాధానాల్లోని అస్పష్టతను వెంటనే గుర్తించి తిరిగి ప్రశ్నించడం ఆమె జర్నలిజం శైలి. స్పష్టమైన సమాధానం వచ్చే వరకు వెనక్కి తగ్గకపోవడం వల్లే ఆమెను అమెరికా రాజకీయ జర్నలిజంలో అత్యంత ప్రభావవంతమైన జర్నలిస్టులలో ఒకరిగా భావిస్తారు. తాజా ఘటనతో మరోసారి ఆమె పేరు.. తీరు ప్రపంచవ్యాప్తంగా చర్చలోకి వచ్చింది.

# కృత్రిమ మాయలో మనిషి

'కృత్రిమ మేధ'గా మనం చెప్పుకునే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) 'కపటి' అనే అర్థంలో నిజంగానే కృత్రిమంగా మారి ప్రపంచాన్ని భయపెడుతోంది. తెలుగులో 'నకిలీ తెలివి' లాంటి మాటల్ని వెతుక్కునే లోపలే అది నకిలీ విన్యాసాలలో చిత్రవిచిత్రమైన లోతులు చూస్తోంది. ఒక చేత్తో సానుకూలపు పూల బాణాలనూ, ఇంకోచేత్తో ప్రతికూలపు వాడిబాణాలనూ ప్రయోగిస్తూ జనాన్ని ఏకకాలంలో మోహపారవశ్యంలోనూ, భయవిభ్రమాల్లోనూ ముంచెత్తుతోంది. అనుకూల ఫలితాలపై ఆశపడుతూనే, ప్రతికూల ప్రభావాలనుంచి తప్పించుకునే మార్గాల వేటలో ప్రపంచం తలమునకలవుతోంది. భారత్, చైనా, రష్యా సహా పది దేశాలు సభ్యులుగా ఉన్న 'బ్రిక్స్' కూటమి కృత్రిమ మేధో వినియోగంలో, అభివృద్ధిలో, దానితో ముడిపడిన నైతిక సమస్యల నివారణలో, మేధో హక్కులూ, డేటా పరిరక్షణలో కలసి పనిచేసే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా, సాంస్కృతిక రంగంలో కృత్రిమ మేధో దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుపుతోంది; ఒక సమావేశానికి ప్రపంచ పురాతన నగరాలలో ఒకటైన వారణాసి వేదిక కాబోతోంది. కృత్రిమ మేధ ఏం చేస్తోందంటే, ఒక సాంకేతిక మహాద్భుతంగా మాయామేయ మాంత్రిక జగత్తును సృష్టిస్తూ పురాణ, ఇతిహాస, జానపద కథల కాలంలోకి తీసుకెడుతోంది. రామాయణంలో భర్త శాపానికి గురై అహల్య శిలగా మారిపోవడం, రాముని పాదాలు తాకగానే పూర్వరూపం తెచ్చుకోవడం గురించి చదివాం; 'జగదేకవీరుని కథ' సినిమాలో జలక్రీడలాడుతున్న దేవకన్యలను చూసిన పాపానికి వారి శాపానికి ఎరై కథానాయకుడు శిలగా మారిపోవడం, ఒక వృద్ధ మహిళ అతనికి శాపవిముక్తి కలిగించడం చూశాం. త్రిశంకుని స్వర్గానికి పంపించే ప్రయత్నంలో అతణ్ణి మధ్యలోనే స్తంభింపజేసి 'త్రిశంకు స్వర్గా'న్ని సృష్టించిన విశ్వామిత్రుని పునఃసృష్టి పాటవాన్ని కథల్లో దర్శించాం. రామాయణంలో ఇంద్రజిత్తు చేసే మబ్బుచాటు మాయావి యుద్ధాన్నీ, మహాభారతంలో సైంధవుని వధ సందర్భంలో కృష్ణుడు చక్రం అడ్డేసి కృత్రిమ సూర్యాస్తమయాన్ని సృష్టించడాన్నీ తిలకించాం. తన అర్ధాంగి పార్వతి అభ్యంగన స్నానానికి వెడుతూ నలుగుపిండి నుంచి సృష్టించి కాపలాపెట్టిన బాలుడు తనను అడ్డగించినందుకు శివుడు ఆగ్రహించి అతని శిరస్సును ఖండించడం; నిజం తెలిసి అతనికి ఏనుగు తలను



అతికించి, బతికించడం గురించి విన్నాం. తలలు తీసి తలలు పెట్టడంతో సహా కృత్రిమ మేధ ఇలాంటి చిత్రవిచిత్ర సన్నివేశాలను అవలీలగా సృష్టించగలుగుతోంది. అవి కపటత్వపు అంచులు తాకుతూ ప్రసిద్ధ వ్యక్తుల శీలహననానికి పాల్పడుతూ వివాదాస్పదమవుతున్నాయి; నిజమో, అబద్ధమో తెలియని త్రిశంకు స్థితికి జనాన్ని నెడుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీనటులతో సహా ప్రముఖుల రూపాలనూ, గొంతులనూ వాడుకుంటూ అభ్యంతరకర సన్నివేశాలను సృష్టించడం, వారు న్యాయస్థానాలను ఆశ్రయించడం చూస్తున్నాం. పూర్తి సాంకేతిక నైపుణ్యాలూ, సాంకేతికతను బాధ్యతాయుతంగా వాడుకోవాలనే స్పృహ లేనివారికి కూడా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడం వల్ల తలెత్తే ఇలాంటి వైపరీత్యాలతో కూడా పురాణ, ఇతిహాస కథలతో పోలిక కుదరడం మరో వైచిత్రి. ఉదాహరణకు, మహాభారతంలోని అశ్వత్థామతో ముడిపడిన ఒక ఉదంతాన్నే చూస్తే, కురుక్షేత్ర యుద్ధాంతంలో అతను ఉపపాండవులను వధించి పారిపోయినప్పుడు అతణ్ణి పట్టుకోవడానికి భీముడు బయలుదేరివెడతాడు; అశ్వత్థామ క్రూరుడనీ, చపలచిత్తుడనీ; అతని దగ్గర 'బ్రహ్మశిరోనామక'మనే దివ్యాస్త్రం ఉందనీ, దాని ప్రయోగమే తప్ప ఉపసంహారం అతనికి తెలియదనీ కృష్ణుడు అర్జునుడితో చెప్పి భీముని కాపాడుకోవడానికి తక్షణమే వెళ్ళాలంటాడు; ఊహించినట్టే అశ్వత్థామ దానిని ప్రయోగించడం, ప్రయోగోపసంహారాలు రెండూ తెలిసిన అర్జునుడు అదే అస్త్రంతో దానిని శాంతింపచేయబోవడం చూస్తాం. మనిషి–– తన మేధ సృష్టించిన కృత్రిమ మేధముందు తనే చిత్తవుతున్నాడు. మాంత్రికతనుంచి వాస్తవికతవైపు వెడుతున్న భ్రమలో ఉన్న మనిషిని కృత్రిమ మేధ తిరిగి మాంత్రికతవైపు మళ్ళిస్తూ పైచేయిని చాటుకుంటోంది. తను సృష్టించిన సాంకేతికత చేతిలో తనే ఓడి దిక్కులు చూసే పరిస్థితిని తెచ్చుకోవడం మనిషిని తొలినుంచి వెంటాడుతున్న శాపం.

# కాంగ్రెస్‌కు శశిథరూర్ ఝలక్



తిరువనంతపురం: కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసాకి కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టే వ్యాఖ్యలు చేశారు. ఇటీవల అమెరికా జరిపిన దాడిలో భారత నావికుల మృతి పట్ల కేంద్రాన్ని కాంగ్రెస్ ఎండగడుతున్న తరుణంలో మోదీకి థరూర్ మద్దతుగా మాట్లాడారు. ఇటీవల జరిగిన జీ7 సమ్మిట్‌లో భారత్ సమస్యను తగిన రీతిలో మోదీ తెలియజేశారన్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యవహారం ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. తన ప్రతిపక్ష బీజేపీ విధానాలకు పలుమార్లు మద్ధతిస్తూ సొంత పార్టీని తరచుగా ఇబ్బందులకు గురిచేస్తారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌ను మరోసారి ఇరకాటంలో పడేశాయి. ఇటీవల హర్మూజ్ జలసంధి ఒమన్ తీరంలో అమెరికా జరిగిన దాడిలో ముగ్గురు భారత నావికులు మరణించారు. ఈ అంశంలో కేంద్రం తగిన విధంగా స్పందించడం లేదని కాంగ్రెస్ ఎండగడుతుంది. ఇటీవల జరిగిన జీ-7 సమ్మిట్‌లోనూ ప్రధాని ఈ విషయంపై ట్రంప్‌తో తగిన విధంగా స్పందించలేదని మౌనంగా ఉన్నారని విమర్శలు గుప్పించింది. అయితే కాంగ్రెస్ ప్రధానిని ఎండగట్టే యత్నం చేస్తుంటే.. ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ మాత్రం మోదీని ప్రశంసిస్తూ మాట్లాడారు. "ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షునితో జరిగిన బహిరంగ, ప్రైవేట్ సమావేశాల్లోనూ తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. యుద్ధ సమయంలో వాణిజ్య నౌకల్లోని పౌర నావికులు పోరాటానికి లక్ష్యం కాకూడదనే సందేశాన్ని తెలియజేయడం చాలా ముఖ్యం. వారు సైనికులు కాదు,ఒకవేళ వారు అమెరికా నౌకదళ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తుంటే వారిని మరో పద్ధతిలో నిరోధించండి కానీ చంపడం మార్గం కాదు ప్రధాని మోదీ తెలియజేసిన సందేశం ఇదే," అని థరూర్ అన్నారు. అయితే ఒమన్ తీరంలో నావికుల మృతిపై మోదీ మౌనంగా ఉన్నారని కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తున్న సమయంలో థరూర్ వాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. శశిథరూర్ వ్యాఖ్యలను సమర్థిస్తూ బీజేపీ కౌంటర్ మట్నదలు పెట్టింది. ఆ పార్టీ అధికార ప్రతినిధి మాట్లాడుతూ "కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బండారం బయటపెట్టారు. కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్రమోదీజీ దౌత్యనీతిని బహిరంగంగా ప్రశంసిస్తున్నారు. భారతదేశ జాతీయ ప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధాని మోదీకే మొదటి స్థానం "అని అన్నారు.

# 'ఎన్‌టీఏ అబుదాబి' నిర్వాకంపై రాహుల్ నిప్పులు!



న్యూఢిల్లీ: వైద్య విద్య ప్రవేశ పరీక్ష 'నీట్' నిర్వహణ తీరుపై మరోసారి తీవ్ర దుమారం రేగింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) చేసిన ఒక పొరపాటు ఒక విద్యార్థి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే కాకుండా, దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. నాగ్‌పూర్‌కు చెందిన ఒక విద్యార్థికి రీ-ఎగ్జామ్ సెంటర్ ఏకంగా విదేశాల్లో (అబుదాబి) కేటాయించడంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం కేంద్ర ప్రభుత్వంపై, ఎన్‌టీఏపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నాగ్‌పూర్‌కు చెందిన ఒక విద్యార్థి నెల రోజులుగా ఎంతో కష్టపడి నీట్ రీ-ఎగ్జామ్ కోసం సన్నద్ధమయ్యాడు. అయితే పరీక్షకు సరిగ్గా ఒక్కరోజు ముందు అతను తన అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోగా, అందులోని పరీక్షా కేంద్రం చూసి షాక్‌కు గురయ్యాడు. ఆ విద్యార్థికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని 'అబుదాబి'లో సెంటర్ కేటాయించారు. ఈ ఉదంతంపై రాహుల్ గాంధీ ఎక్స్ 'ఎక్స్' వేదికగా తన ఆవేదన వ్యక్తం చేస్తూ, ఎన్‌టీఏ పనితీరును తప్పుపట్టారు. అసలు ఇలాంటి ఘోరమైన తప్పు ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. 'విద్యార్థి ఉన్న నగరంలోనే ఒక పరీక్షా కేంద్రాన్ని సరిగ్గా కేటాయించలేని విద్యా వ్యవస్థకు, ఇలాంటి అత్యున్నత స్థాయి పరీక్షలను నిర్వహించే హక్కు ఎక్కడిది?' అని ?ప్రశ్నించారు. విద్యార్థుల, వారి తల్లిదండ్రుల సహనాన్ని ఎన్‌టీఏ పరీక్షిస్తోందని ఆయన మండిపడ్డారు. ఇటీవల తాను కోటాలో విద్యార్థులను కలిసి వారి బాధలను పంచుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత విద్యా వ్యవస్థ యువతను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితిని విమర్శిస్తూ.. 'ఇది నిజమైన విద్యా వ్యవస్థ కాదు, ఇది ఒక తరానికి చెందిన డబ్బును, సమయాన్ని, మానసిక ప్రశాంతతను నిలువునా దోపిడీ చేసిందన్నారు. పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడటం ఇకనైనా ఆపాలని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు. దేశంలోని విద్యార్థులకు బాధ్యతాయుతమైన, సమాధానం చెప్పే విద్యా వ్యవస్థ, పరీక్షా యంత్రాంగం అవసరమని ఇందుకోసం తాము పోరాడి తీరుతామని రాహుల్ గాంధీ హెచ్చరించారు.

# "సాయికృష్ణ బతికున్నాడా? చనిపోయాడా? అనేది చెప్పాలి"



తాడేపల్లి: "సాయికృష్ణ బతికున్నాడా? చనిపోయాడా? అనేది చెప్పాలి" అని మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్ చేశారు. శనివారం తాడేపల్లిలో పేర్ని నాని మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాయికృష్ణ అదృశ్యంపై తల్లి ఫిర్యాదు చేస్తే ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. 40 రోజుల తర్వాత చంద్రబాబు ఈ ఘటనపై స్పందించారని తెలిపారు. మరోవైపు, క్రాంతికుమార్ గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడని, అతని కేసులో అనేక అనుమానాలు ఉన్నాయని పేర్ని నాని చెప్పారు. "సాయికృష్ణ కేసును నీరుగార్చాలని చూస్తున్నారు. సాయికృష్ణ కేసు చంద్రబాబు పీకల మీదకు రావడంతో అతని తల్లిని పిలిపించుకుని మాట్లాడారు. మరి క్రాంతికుమార్ కుటుంబాన్ని ఎందుకు పిలిపించలేదు? ఎస్సీ కులస్తుడైన క్రాంతికుమార్ కుటుంబానికి ఓదార్పు అవసరం లేదా?" అని నిలదీశారు.

## కేసు రీఓపెన్ ఎందుకు చేయలేదు?

క్రాంతికుమార్ వీడియో బయటకు వచ్చాక కేసు రీఓపెన్ ఎందుకు చేయలేదని పేర్ని నాని ప్రశ్నించారు. "సాయికృష్ణ మిస్సింగ్ పై 40 రోజుల క్రితమే న్యాయవాది కనకదుర్గ ఫిర్యాదు చేసినా సీపీ ఎందుకు స్పందించలేదు? సీపీ రాజశేఖర్ ఆధ్వర్యంలోనే టాస్క్‌ఫోర్స్ పని చేస్తుంది. అలాంటి టాస్క్‌ఫోర్స్ అధికారులే వెళ్లి సాయికృష్ణను పట్టుకువచ్చారు. ఆ తర్వాత ఏం జరిగిందో ఎందుకు బయట పెట్టటం లేదు? సీఐ నాగరాజు క్రైం విచారణలో ఆరితేరిన అధికారి. అలాంటి వ్యక్తి సాయికృష్ణను కృష్ణలంక శ్మశాన వాటికలోనే ఎందుకు దహనం చేయిస్తారు? విచారణ అధికారులు కేవలం అదే శ్మశాన వాటికకే ఎలా వెళ్లారు? అక్కడ ఏమైనా అధారాలు దొరికాయా? సీపీ రాజశేఖర్ బాబుకు తెలియకుండానే ఇదంతా జరిగిందా? విచారణాధికారి డీఎన్ కిషోర్ తన పైస్థాయి అధికారులను విచారించగలరా? సీఐ నాగరాజుపై కేసు నమోదు చేసి 48 గంటలయినా అతన్ని ఎందుకు అరెస్టు చేయలేదు? సాయికృష్ణ కేసులో ప్రజల్లో ఎన్నో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముద్దాయిగా ఉన్న సీఐ నాగరాజును ఎందుకు విచారించరు? కేసులో సీపీ పాత్ర ఉందని అందరిలోనూ అనుమానాలు ఉన్నాయి. విజయవాడ సీపీ నాయకత్వంలోనే ఇవన్నీ జరుగుతున్నాయి. సీపీ చేతుల్లో ఉన్న టాస్క్‌ఫోర్స్ అధికారులను ఎలా విచారణ చేస్తారు?" అని ప్రశ్నించారు.

# బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరు

హైదరాబాద్: తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పోక్సో కేసులో బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరైంది. మల్కాజ్‌గిరి కోర్టు భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేసింది. కాగా, రెండు వారాలకుపైగా రిమాండ్‌లో ఉన్న బండి భగీరథ్‌కు బెయిల్ రావడంతో బయటకు రానున్నాడు. అయితే బెయిల్‌కు సంబంధించిన షరతులను తప్పనిసరిగా పాటించాలని న్యాయస్థానం స్పష్టం చేసినట్లు సమాచారం. మైనర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలతో బాధిత బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బండి భగీరథ్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణల ఆధారంగా పోలీసులు పోక్సో చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌ను పోలీసులు కోర్టు ముందు హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు రిమాండ్ విధించింది. కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన జైల్లోనే శిక్ష అనుభవిస్తున్నారు. ఈ నేపథ్యంలో భగీరథ్ తరపు న్యాయవాదులు మల్కాజ్‌గిరి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ బెయిల్ పిటిషన్‌పై శనివారం కోర్టులో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. భగీరథ్ తరపు న్యాయవాదులు తమ వాదనలను వినిపిస్తూ బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరారు. ఇరుపక్షాల వాదనలను విన్న గౌరవ న్యాయస్థానం.. కొన్ని నిబంధనలతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. కోర్టు నుంచి బెయిల్ ఆర్డర్ రావడంతో భగీరథ్ జైలు నుంచి విడుదల కానున్నారు.

# ట్రంప్-మెలోనీ.. ఎక్కడ చెడింది?.. ఆ ఐదే ఘటనలే కారణమా?

మొన్నటిదాకా జార్జియా మెలోనీ.. డొనాల్డ్ ట్రంప్‌కు యూరప్‌లో అత్యంత సన్నిహిత మిత్రురాలిగా గుర్తింపు పొందారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆయనకు అత్యంత నమ్మకమైన యూరోపియన్ భాగస్వామిగా నిలిచారు. ఒకరిపై ఒకరు ప్రశంసల వర్షం కురిపించుకోవడం, బహిరంగ వేదికలపై పరస్పరం సరదా వ్యాఖ్యలు చేసుకోవడం కనిపించింది. అలాంటిది ఈ ఇద్దరి మధ్య అకస్మాత్తుగా మాటల యుద్ధం మొదలవడం, అది వ్యక్తిగత విమర్శల స్థాయికి చేరుకోవడం అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. అసలు ట్రంప్--మెలోనీ స్నేహానికి ఎక్కడ బీటలు వారాయో గమనిస్తే.. ట్రంప్--మెలోనీ బంధం కేవలం రాజకీయ అనుబంధం మాత్రమే కాదు. కుడిపక్ష(రైట్‌వింగ్) భావజాలం, వలసల నియంత్రణ, జాతీయవాద విధానాలు వంటి అనేక అంశాల్లో ఇద్దరి ఆలోచనలు ఒకేలా ఉండేవి. అందుకే యూరప్‌లో ట్రంప్‌కు అత్యంత సన్నిహిత మిత్రురాలిగా మెలోనీకి గుర్తింపు లభించింది. అయితే ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు ఈ స్నేహంపై ప్రభావం చూపినట్లు కనిపిస్తున్నాయి. ఇది ఒక్క ఫొటో వివాదం కాదు. గత కొన్ని నెలలుగా పేరుకుపోతున్న రాజకీయ విభేదాల ఫలితంగా కనిపిస్తోంది. ఆ ఐదు కారణాలివే..

## 1. మొదటి చిచ్చు.. యుద్ధమే!

ట్రంప్‌కు మెలోనీ ఎంత సన్నిహితురాలో చెప్పడానికి ఒక ఉదాహరణ చాలనిపిస్తుంది. 2025లో ఆయన రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన వేడుకకు హాజరైన ఏకైక యూరోపియన్ నాయకురాలు కూడా ఆమెనే. ఆ తర్వాత గాజా శాంతి చర్చల సందర్భంగా మెలోనీపై ట్రంప్ ప్రశంసల జల్లు కురిపించారు. 'అందం, తెలివితేటలు రెండూ ఉన్న నాయకురాలు' అంటూ కొనియాడారు. కానీ ఇరాన్ యుద్ధం తర్వాత పరిస్థితి మారడం మొదలైంది. హర్మూజ్ జలసంధి భద్రత, ఇరాన్‌పై ఒత్తిడి వంటి అంశాల్లో అమెరికా వైఖరికి ఇటలీ పూర్తి మద్దతు ఇవ్వలేదు. యుద్ధంలో పాల్గొనేందుకు మెలోనీ నిరాకరించడంతో ట్రంప్‌లో అసంతృప్తి పెరిగింది. ఆ అసంతృప్తి క్రమంగా బహిరంగ విమర్శలకు దారితీసింది. మెలోనీకి ధైర్యం లేదని, అంతర్జాతీయ సంక్షోభాల విషయంలో ఆమె సరైన నాయకత్వం చూపడం లేదంటూ ట్రంప్ వ్యాఖ్యానించడం ఇద్దరి మధ్య విభేదాలు ఎంత దూరం వెళ్లాయో చెప్పకనే చెబుతోంది.

## 2. పోప్ లియో వివాదం

ఇరాన్ యుద్ధంపై పోప్ లియో XIV శాంతి సందేశం ఇవ్వడం కూడా ఇద్దరి మధ్య దూరాన్ని మరింత పెంచింది. యుద్ధం విస్తరించకుండా చర్చల ద్వారానే పరిష్కారం వెతకాలని పోప్ పిలుపునివ్వగా.. ట్రంప్ మాత్రం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. అంతర్జాతీయ భద్రతా అంశాలపై పోప్ మాట్లాడటం తగదన్నట్లుగా వ్యాఖ్యానించారు. అయితే కాథలిక్ సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇచ్చే ఇటలీ ప్రధాని మెలోనీ మాత్రం పోప్‌కు బహిరంగంగా అండగా నిలిచారు. ట్రంప్ వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కావని, పోప్ అభిప్రాయాలను గౌరవించాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు.




## జీ7లో ఫోటో వివాదం ట్రంప్ పుకార్లు మెలోనీ ఆగ్రహం

ఈ పరిణామం ట్రంప్‌కు ఏమాత్రం నచ్చలేదని చెబుతున్నారు. అప్పటివరకు మిత్రురాలిగా భావించిన మెలోనీ.. తనకు వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడుతున్నారనే భావన ఆయనలో ఏర్పడింది. దీంతో మాటల యుద్ధం మరింత ముదిరింది. ఒక దశలో పోప్ కంటే మెలోనీనే పరిస్థితులను సరిగా అర్థం చేసుకోవడం లేదంటూ ట్రంప్ సెటైర్లు వేయగా.. మెలోనీ కూడా వెనక్కి తగ్గకుండా తన వైఖరిని సమర్థించుకున్నారు. దీంతో విధానపరమైన విభేదం క్రమంగా వ్యక్తిగత స్థాయికి చేరిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## 3. జీ7లో బహిరంగ విభేదాలు

ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులోనే ఇద్దరి మధ్య విభేదాలు మొదటిసారి బహిరంగంగా బయటపడ్డాయి. ఇరాన్ యుద్ధం, నాటో బాధ్యతలు, పశ్చిమ దేశాల పాత్ర వంటి అంశాలపై జరిగిన చర్చల్లో ట్రంప్ తన అసంతృప్తిని దాచుకోలేదు. యూరప్ అమెరికాను ఒంటరిగా వదిలేసిందని, నాటో మిత్రదేశాలు తమ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. అయితే మెలోనీ ఈ వ్యాఖ్యలను నేరుగా సవాలు చేసినట్లు దౌత్య వర్గాలు చెబుతున్నాయి. అమెరికా--యూరప్ భాగస్వామ్యం ఇప్పటికీ బలంగానే ఉందని, పశ్చిమ దేశాల మద్దతును తక్కువ చేసి చూపడం సరైంది కాదని ఆమె స్పష్టం చేసినట్లు సమాచారం. ఇద్దరూ ఒకే సోఫాపై కూర్చొని చర్చిస్తున్న దృశ్యాలు బయటకు కనిపించినా.. ఆ సమావేశాల్లో వాతావరణం అంత స్నేహపూర్వకంగా లేదని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ట్రంప్ తరచూ చేస్తున్న 'యూరప్ మమ్మల్ని వదిలేసింది' అన్న వ్యాఖ్యలను మెలోనీ ఖండించగా.. ట్రంప్ కూడా తన వైఖరి నుంచి వెనక్కి తగ్గలేదని చెబుతున్నారు. దీంతో ఇంతకాలం తెరవెనుక మాత్రమే ఉన్న విభేదాలు జీ7 వేదికగా అందరికీ కనిపించే స్థాయికి చేరుకున్నాయి. చాలా మంది విశ్లేషకుల దృష్టిలో ఇదే ఇద్దరి బంధంలో కీలక మలుపుగా నిలిచింది.

## 4. ఫొటో వ్యాఖ్యలతో మరింత దూరం

ఇద్దరి మధ్య పెరుగుతున్న దూరానికి ప్రతీకగా నిలిచింది ఈ ఫొటో వివాదం. జీ7 సమావేశం సందర్భంగా మెలోనీ తనతో ఫొటో దిగేందుకు "బతిమాలిందని", "ఆమెపై జాలిపడి ఫొటో ఇచ్చానని" ట్రంప్ వ్యాఖ్యానించారు. సాధారణంగా ఇలాంటి వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకోని మెలోనీ ఈసారి మాత్రం వెంటనే స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా కల్పితమని, తాను గానీ, ఇటలీ గానీ ఎప్పుడూ ఎవ్వరినీ బతిమాలుకోదని ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. అంతటితో ఆగకుండా, పశ్చిమ దేశాల మిత్రుల పట్ల ట్రంప్ చూపుతున్న వైఖరిపై కూడా ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెరికా మిత్రదేశాల కంటే ప్రత్యర్థి దేశాల నేతల పట్ల ఆయన మరింత మర్యాదగా వ్యవహరిస్తున్నారని పరోక్షంగా విమర్శించారు. మరోవైపు ట్రంప్ కూడా వెనక్కి తగ్గలేదు. ఒకప్పుడు మెలోనీ తన అభిమానుల్లో ఒకరని, కానీ ఇప్పుడు ఆమె తనకు అభిమానిగా ఉండటం ఇష్టం లేదంటూ మరోసారి వ్యాఖ్యానించారు. దీంతో రాజకీయ విభేదాలుగా మొదలైన ఈ ఘర్షణ.. వ్యక్తిగత విమర్శల స్థాయికి చేరిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్న ఇద్దరు నేతలు ఇప్పుడు బహిరంగంగానే పంచులు వేసుకోవడం పరిస్థితి ఎంత మారిపోయిందో చెబుతోంది.

## 5. మెలోనీ శిబిరం నుంచి ఎదురుదాడి

ఈ వివాదంలో అత్యంత గమనార్హమైన అంశం మెలోనీ చుట్టూ ఉన్న నాయకుల స్పందన. సాధారణంగా ట్రంప్‌పై నేరుగా విమర్శలు చేయడానికి దూరంగా ఉండే మెలోనీ శిబిరం ఈసారి మాత్రం అసాధారణంగా ఘాటుగా స్పందించింది. ప్రధాని కార్యాలయంలో అత్యంత ప్రభావశీల వ్యక్తిగా భావించే జియోవాన్‌బట్టిస్టా ఫజ్జోలారి ఏకంగా ట్రంప్ అమెరికా--యూరప్ చారిత్రక సంబంధాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. తన వ్యాఖ్యలతో యూరప్ అంతటా అమెరికా వ్యతిరేక భావన పెరిగేలా చేస్తున్నారని కూడా విమర్శించారు. ఇంతటితో ఆగకుండా, ఇటలీ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజానీ తన అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం మరింత చర్చకు దారి తీసింది. దీనితో పాటు అమెరికాలో జరగాల్సిన ఇటలీ--అమెరికా వ్యాపార సదస్సు కూడా వాయిదా పడింది. ఈ వివాదాన్ని కేవలం ట్రంప్--మెలోనీ మధ్య వ్యక్తిగత ఘర్షణగా చూడలేం. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా--యూరప్ సంబంధాలు, నాటో బాధ్యతలు, ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి భద్రత వంటి అంశాలపై ఇరువైపులా పెరుగుతున్న భిన్నాభిప్రాయాలకు ఇది తాజా ప్రతిబింబంగా కనిపిస్తోంది. ఒకప్పుడు ట్రంప్‌కు యూరప్‌లో అత్యంత విశ్వసనీయ మిత్రురాలిగా భావించిన మెలోనీ సైతం ఇప్పుడు బహిరంగంగానే విభేదించడం పరిస్థితి ఎంత మారిపోయిందో సూచిస్తోంది. అందుకే ఈ మాటల యుద్ధం ఇద్దరు నేతలకే పరిమితమవుతుందా? లేక అమెరికా--యూరప్ మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక దూరానికి, అట్లాంటిక్ మిత్రబంధంలో కొత్త సమీకరణాలకు నాంది పలుకుతుందా? అన్నది ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తికర చర్చగా మారింది.

# అన్నిటికీ ఒకటే క్యూర్

## ఆస్తి పన్ను నుంచి ట్రాఫిక్ చలాన్ల వరకు
## గ్రేటర్‌లో డిజిటల్ చెల్లింపులకు కొత్త దిశ
## 90 రోజుల్లో అన్ని శాఖల అనుసంధానం

గ్రేటర్ నగర ప్రజలు ఇకపై వివిధ ప్రభు త్వ విభాగాలకు చెందిన వివిధ సేవల చెల్లింపులను ఒకే యాప్ (క్యూర్--1) ద్వారా చేయొచ్చు. ఈ మేరకు ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ యాప్ ద్వారా క్యూర్ పరిధిలోని జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీల్లో 'కామన్ యూనిఫైడ్ బిల్లింగ్ అండ్ కలెక్షన్ సిస్టం' అమలుకు మార్గ దర్శకాలు జారీ చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ వ్యవస్థ ద్వారా ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు, ట్రాఫిక్ చలాన్లు తదితర ప్రభుత్వ బకాయిలన్నింటినీ ఒకే డిజిటల్ ప్లాట్‌ఫాంలో చెల్లించే అవకాశం కల్పించనున్నారు. ప్రస్తుతం నగర ప్రజలు వివిధ శాఖలకు సంబంధించిన బిల్లులు, పన్నులు చెల్లించేందుకు వేర్వేరు పోర్టళ్లను వినియోగించాల్సి వస్తోంది. ఈ పరిస్థితి వల్ల ప్రజలకు ఇబ్బందులు, శాఖలకు వసూళ్ల సమన్వయంలో సమస్యలు, ఆదాయ లీకేజీలు చోటుచేసుకుంటున్నాయని గుర్తించిన ప్రభుత్వం.. ఈ యాప్ ద్వారా సమగ్ర చెల్లింపు వ్యవస్థను అందుబాటులోకి తేనుంది. దీంతో చెల్లింపుల పారదర్శకత, జవాబుదారీతనం, వసూళ్ల సామర్థ్యం పెరగడంతో పాటు విభిన్న చెల్లింపు వ్యవస్థల అవసరం తొలగిపోనుంది.

### ఏ సేవలు అందుబాటులోకి?

మొదటి దశలో జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీలకు సంబంధించిన ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్సులు, సెల్ఫ్ అసెస్‌మెంట్, సూపర్ స్ట్రక్చర్ ఫీజులు, ఖాళీ భూముల పన్ను (వీఎల్‌టీ) చెల్లింపులను అనుసంధానించనున్నారు. అలాగే టీజీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ బిల్లులు, జలమండలికి సంబంధించిన వాటర్, సివరేజి చార్జీలు, హైదరాబాద్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులు కూడా ఈ వేదికలోకి రానున్నాయి. భవిష్యత్తులో ప్రభుత్వం సూచించే ఇతర సేవలను కూడా ఇందులో చేర్చనున్నారు. యాప్ నిర్వహణ బాధ్యతలను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)కు అప్పగించనున్నారు.

### రోజువారీ సెటిల్‌మెంట్

యాప్ ద్వారా జరిగే అన్ని చెల్లింపులు మీ సేవ పేమెంట్ గేట్‌వే




ద్వారా ప్రాసెస్ అవుతాయి. వసూలైన మొత్తా లు తాత్కాలికంగా కేంద్ర ఖాతాలో నిల్వ చేసి, టీం0 లేదా టీం1 విధానంలో సంబంధిత శాఖలకు బదిలీ చేస్తారు. పేమెంట్ వైఫల్యాలు, రీకన్సిలియేషన్ సమస్యలు, ఇతర సేవా వివాదాల పరిష్కారం కోసం కేంద్రీకృత గ్రీవెన్స్ రెడ్రెస్సల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. పౌరులు క్యూర్ --1 యాప్,మై క్యూర్ యాప్, ఆయా శాఖల పోర్టల్ల ద్వారా ఫిర్యాదులు నమో దు చేసుకునే అవకాశం ఉంటుంది. అన్ని శాఖలు 90 రోజుల్లోపు క్యూర్--1 యాప్‌తో చెల్లింపు వ్యవస్థలోకి మారా ల్సి ఉంటుంది. కాగా.. ఒకే డిజిటల్ ఎకో సిస్టమ్ లక్ష్యంతో రాష్ట్ర ప్రభు త్వం తీసుకొచ్చిన క్యూర్ --1 యాప్ నగర పాలనలో డిజిటల్ సంస్కరణలకు కొత్త మైలురాయిగా నిలవనుందని అధికారులు భావిస్తు న్నారు. 3 కార్పొరేషన్ల పరిధిలోని పౌరులకు సౌకర్యవంతమైన, పారదర్శకమైన సేవలు అందుతాయని పేర్కొంటున్నారు.

# అమెరికా అమిత్ర వైఖరి

ఒకసారంటూ పొరపొచ్చాలు వచ్చాక ఎంత సన్నిహిత మిత్రుల మధ్యనైనా తిరిగి సాధారణ సంబంధాలు ఏర్పడటం అంత సులభం కాదు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ--7 దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మధ్య బుధవారం జరిగిన ద్వైపాక్షిక సమావేశం తీరుతెన్నులు గమనిస్తే ఈ సంగతి సులభంగా అర్థమవుతుంది. ట్రంప్ గత 16 నెలలుగా అనుసరిస్తున్న అమిత్ర వైఖరి ఇందుకు కారణం. మిత్ర దేశాలని లేదు, ప్రత్యర్థి దేశాలని లేదు -- అందరినీ ఒకే గాటన కడుతూ, ఒక దేశాధినేతకు ఉండాల్సిన కనీస ఔచిత్యాన్ని మరిచి ఇష్టానుసారం మాట్లా డటం ఆయనకు అలవాటుగా మారింది. అంతేకాదు -- ఎడాపెడా అధిక సుంకాలు విధించటం, తమ సరుకుపై సుంకాలు తగ్గించాలని కోరడం వంటివి మన దేశాన్ని చీకాకు పరి చాయి. ఇలాంట చేదు అనుభవాలు ఎన్ని ఎదురైనా మన దేశం సంయమనం పాటించింది. నిజానికి మొన్న భారత నావికులు ముగ్గుర్ని హార్మూజ్ జలసంధి వద్ద హత్య చేసిన ఉదంతంతోసహా ఈ 16 నెలల పొడవునా మన దేశం పరుషంగా మాట్లాడింది ఎప్పుడూ లేదు. నోబెల్ శాంతి బహుమతి యావలో భారత్--పాక్ యుద్ధాన్ని తానే ఆపాననీ, ఇద్ద రినీ తీవ్రంగా బెదిరించాననీ మాట్లాడినప్పుడు అందులో ఏమాత్రం నిజం లేదని మన దేశం చెప్పింది. ఆయన ఇలా డప్పుకొట్టుకుంటున్నప్పుడల్లా మొదట్లో ఖండిస్తూనేవచ్చింది. కానీ దీన్ని ఆయన ఒక అలవాటుగా మార్చుకున్నారని తేలాక మిన్నకుండి పోయింది. అయినా ట్రంప్‌లో ఆగ్రహావేశాలు తగ్గలేదని తాజా సమావేశం రుజువు చేసింది. మాటలకేం... ట్రంప్ చాలా మాట్లాడారు. 55 నిమిషాలపాటు సాగిన




ఈ సమావేశం అనంతరం 'మోదీ మంచిగా కనబడతారు. బాగుంటారు. దేవదూత. కానీ 'కిల్లర్'. వాణిజ్య, వ్యాపార చర్చల్లో చాలా కఠినంగా, నిక్కచ్చిగా ఉంటారు' అంటూ ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ ప్రధానిగా ఉన్నంతకాలం ఎవరైనా భారత్‌వైపు కన్నెత్తి చూస్తే వాళ్ల అంతు చూస్తామని కూడా చెప్పారు. వాణిజ్య ఒప్పందం విషయంలో చాలా దగ్గరగా వచ్చేశామని కూడా అన్నారు. కానీ చేతలు చూస్తే అందుకు అనుగుణంగా లేవు. తన ఆధ్వర్యంలోని కమాండ్లలో ఒకటైన ఇండో--పసిఫిక్ కమాండ్‌కు ఆ పేరు పెట్టింది ఆయన ఏలుబడిలోని అమెరికాయే. తిరిగి ఆయనే ఎనిమిదేళ్లనాటి ఆ పేరులో భారత్‌నుసూచించే 'ఇండో' తొలగించి ఇప్పుడు యూఎస్--పసిఫిక్ కమాండ్‌గా మార్చటం, అది కూడా ఈ సమావేశానికి కొంచెం ముందుగా చేయటం యాదృచ్ఛికమేమీ కాదు. ఇటీవల యూఎస్--పసిఫిక్ కమాండ్‌లో పాక్ ఆక్రమిత కశ్మీర్(పీఓకే)ను పాకిస్తాన్‌లో అంతర్భాగంగా చూపటంలోనూ అమెరికా దురుద్దేశం స్పష్టమే. పాకిస్తాన్ పాలకులతో ట్రంప్‌కి ఏర్పడిన కొత్త చుట్టరికం అందరికీ తెలుసు. తూర్పు, దక్షిణ చైనా సముద్ర ప్రాంతాల్లో చైనా దూకుడునూ, ఆధిపత్య ధోరణుల్నీ ఎదుర్కొనటానికి ఆ దేశంతో సమస్యలున్న భారత్‌ను కలుపుకోవాలని నిర్ణయించి 2007లో క్వాడ్‌కు అంకురార్పణ చేసింది అమెరికాయే. హిందూ మహా సముద్రప్రాంతంలో చైనా విస్తరణవాద వైఖరిని ఎదుర్కొనటానికి క్వాడ్, దాంతోపాటు ఇండో-- పసిఫిక్ కమాండ్ తోడ్పడతాయని కూడా అప్పట్లో తెలిపింది.

కానీ స్వప్రయోజనాలే తప్ప మరేమీ పట్టని అమెరికాను నమ్ముకుని ముందడుగు వేయొద్దని అనేకమంది నిపుణులు అప్పట్లోనే మన దేశాన్ని హెచ్చరించారు. ఇవాళ చైనాతో అంటకాగటానికి రెడీ అయి, ఆ కమాండ్ పేరే మార్చిన అమెరికా కీలక సమయాల్లో ఎలా ఉండగలదో సులభంగానే ఊహించుకోవచ్చు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠం ఎక్కిన వెంటనే అందరికన్నా ముందు ఆయనతో వాణిజ్య ఒప్పందంపై చర్చించింది మనమే అయినా... మన తర్వాత వచ్చిన దేశాలు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మనం కూడా బ్రిటన్, యూరోపియన్ యూని యన్ (ఈయూ), కెనడాలతో వాణిజ్య ఒప్పందాలు ఖరారు చేసుకోగలిగాం. వీటిపై లాంఛనంగా సంతకాలు చేయటమే మిగిలివుంది. మనకి నచ్చని అంశాలున్నప్పుడూ, అన్యాయమైన షరతులు పెడుతున్నప్పుడూ వ్యతిరేకించటం, కొంత జాప్యం జరిగినా ఈ విషయంలో మన ప్రయోజనాల పరిరక్షణకే ప్రాముఖ్యతనివ్వటం సరైన వైఖరి. ఉత్త మాటలతో ఎవరినీ నమ్మించలేమని ట్రంప్ గ్రహించేలా చేయటం అవసరం.

# ఏఐ.. మనిషికి సూపర్ పవర్!




భారత్‌లోని ఢిల్లీ వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో కృత్రిమ మేధ ప్రభావంపై తీవ్రంగా చర్చ సాగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) అనేది ఎన్నటికీ మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాబోదని కొందరు నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మార్పు క్రమంలో సాంప్రదాయ ఉద్యోగాలకు మాత్రం ముప్పు పొంచి ఉందన్నది కాదనలేని వాస్తవమని ఇంకొందరు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు ఏఐ ప్రభావం ఉద్యోగాలపై ఎలా ఉంటుందో, నిపుణులు ఏం అంటున్నారో చూద్దాం.

### సాంప్రదాయ ఉద్యోగాలకు పొంచి ఉన్న ముప్పు

ఏఐ వల్ల పునరావృతమయ్యే పనులు చేసే విభాగాల్లో భారీ మార్పులు వస్తున్నాయి. డేటా ఎంట్రీ, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో ఆటోమేటెడ్ సాఫ్ట్‌వేర్ల వల్ల క్లరికల్ పనుల అవసరం తగ్గుతోంది. కస్టమర్ సర్వీసులో చాట్‌బాట్స్, ఏఐ వాయిస్ అసిస్టెంట్లు ప్రాథమిక కస్టమర్ సమస్యలను సెకన్లలో పరిష్కరిస్తున్నాయి. ప్రాథమిక స్థాయి సాఫ్ట్‌వేర్ కోడింగ్‌ను ఏఐ మోడల్స్ సమర్థవంతంగా చేస్తున్నాయి. ఫ్యాక్టరీల్లో రోబోటిక్స్ ఏఐ ఏకీకరణ వల్ల మానవ ఆధారిత లేబర్ అవసరం తగ్గుతోంది.

### కొత్త తరం అవకాశాలు

పాత ఉద్యోగాలు పోతున్నా అంతకు రెట్టింపు స్థాయిలో సరికొత్త కెరీర్ మార్గాలు పుట్టుకొస్తున్నాయి. 2026 నాటికి మార్కెట్లో డిమాండ్ ఉన్న విభాగాలు కింది విధంగా ఉన్నాయి. ఏఐ నుంచి సరైన ఫలితాలను రాబట్టే ప్రాంప్ట్ ఇంజినీర్లకు భారీ వేతనాలు లభిస్తున్నాయి. అల్గారిథమ్స్‌లో పక్షపాతం లేకుండా చూసేందుకు ఏఐ ఎథిక్స్ ఆఫీసర్ల అవసరం పెరుగుతోంది. ఏఐ మోడల్స్‌కు శిక్షణ ఇవ్వడానికి అవసరమైన డేటాను ఉపయోగించేందుకు డేటా క్యూరేటర్లకు డిమాండ్ ఉంది. మనుషులు, ఏఐ కలిసి పనిచేసే ప్రక్రియను సమన్వయం చేసే మేనేజర్లకు మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడుతోంది.

### ప్రస్తుత పరిస్థితులు: భారత్ సన్నద్ధత

ప్రస్తుతం భారతదేశం 'ఏఐ ఫర్ ఆల్' అనే నినాదంతో ముందుకు వెళ్తోంది. సమ్మిట్‌లో వెల్లడైన వివరాల ప్రకారం భారతీయ కంపెనీలు తమ ఉద్యోగుల కోసం భారీగా 'రీ-స్కిల్లింగ్'(నైపుణ్యాభివృద్ధి) ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నాయి. నైపుణ్యం లేని చోట మాత్రమే ఉపాధి ముప్పు కనిపిస్తోందని, నైపుణ్యం ఉన్న చోట ఉత్పాదకత పెరిగిందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

### సవాళ్లను అధిగమించడం ఎలా?

**రాబోయే రోజుల్లో ఏఐ విప్లవాన్ని తట్టుకుని నిలబడాలంటే కొన్ని మార్పులు అవసరం.**

**డిగ్రీతో విద్య ముగిసిందని అనుకోకుండా ఎప్పటికప్పుడు కొత్త ఏఐ టూల్స్ నేర్చుకోవాలి.**

**సృజనాత్మకత, క్లిష్టమైన నిర్ణయాలు తీసుకోవడం వంటి పనులను ఏఐ చేయలేదు. వీటిని మెరుగుపరుచుకోవాలి.**

**ప్రభుత్వం ఇండియా ఏఐ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఏఐ అక్షరాస్యతను పెంచేలా చర్యలు తీసుకోవాలి.**

**ఉద్యోగాల కోతను అరికట్టేలా కంపెనీలు సామాజిక బాధ్యతతో ఏఐని అమలు చేయాలి.**

### అసలైన సవాలు..

ఏఐ అనేది మనిషిని తొలగించే సాధనం కాదు, మనిషి సామర్థ్యాన్ని పెంచే ఒక 'సూపర్ పవర్'. సాంకేతికతను చూసి భయపడటం కంటే, దాన్ని మన ఉపాధికి ఎలా వాడుకోవాలో నేర్చుకోవడమే ప్రస్తుతం అసలైన సవాలు.

# కోడ్ నుంచి క్లాడ్ వరకు.. ఆంత్రోపిక్‌తో ఇన్ఫోసిస్ జట్టు




## టెక్ మార్కెట్లో టర్నింగ్ పాయింట్ తయారీ, టెలికం రంగాలకు ఏఐ సొల్యూషన్స్ అభివృద్ధి

న్యూఢిల్లీ: దేశీయంగా టెలికం, ఆర్థిక సేవలు, తయారీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ తదితర రంగ సంస్థల కోసం ఎంటర్‌ప్రైజ్ ఏఐ సొల్యూషన్స్‌ని రూపొందించేందుకు, వినియోగంలోకి తెచ్చేందుకు అమెరికన్ ఏఐ సంచలనం ఆంత్రోపిక్‌తో దేశీ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని కింద క్లాడ్ కోడ్ సహా ఆంత్రోపిక్ క్లాడ్ మోడల్స్‌ని ఇన్ఫోసిస్‌కి చెందిన టొపాజ్ ఏఐ సొల్యూషన్స్‌తో అనుసంధానం చేస్తారు. అలాగే టెలికం రంగ అవసరాల కోసం ఏఐ ఏజెంట్లను తయారు చేసేందుకు ప్రత్యేక ఆంత్రోపిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ఏర్పాటు చేయనున్నట్లు, తదుపరి ఇతర నియంత్రిత రంగాల్లోకి కూడా విస్తరించనున్నట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. క్లెయిమ్స్ ప్రాసెసింగ్, కాంప్లయెన్స్ సమీక్షలు, కోడ్ జనరేషన్, టెస్టింగ్‌లాంటి బహుళ దశలు ఉండే పనులను స్వతంత్రంగా హ్యాండిల్ చేయగలిగే ఏజెంటిక్ ఏఐ సిస్టమ్‌లను రూపొందించడంపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు సీఈవో సలిల్ పరేఖ్ చెప్పారు. వివిధ రంగాల్లో అపార అనుభవం ఉన్న ఇన్ఫీ డెవలపర్లు ఇప్పటికే తమ క్లాడ్ కోడ్‌ని ఉపయోగిస్తున్నట్లు ఆంత్రోపిక్ సీఈవో డేరియో తెలిపారు.

### భారత్‌లో ఆంత్రోపిక్ కార్యాలయం


ఆంత్రోపిక్ దేశీయంగా బెంగళూరులో తమ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించింది. ఆసియాలో టోక్యో తర్వాత కంపెనీకి ఇది రెండో ఆఫీసు. తమ క్లాడ్.ఏఐ సొల్యూషన్‌కి భారత్ రెండో అతి పెద్ద మార్కెట్ అని కంపెనీ ఇండియా ఎండీ ఇరినా ఘోష్ తెలిపారు. 2025 అక్టోబర్‌లో విస్తరణను ప్రకటించినప్పటి నుంచి భారత్‌లో తమ ఆదాయ వృద్ధి వేగం రెట్టింపయ్యిందని వివరించారు. వివిధ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు స్థానికంగా రిక్రూట్ చేసుకోనున్నట్లు వివరించారు. విద్య, వ్యవసాయం తదితర రంగాల్లో సంస్థలతో భాగస్వామ్యాలను కుదుర్చుకుంటున్నట్లు చెప్పారు. ఆంత్రోపిక్‌తో భాగస్వామ్యం వార్తల నేపథ్యంలో ఇన్ఫోసిస్ షేరు మంగళవారం దాదాపు రెండు శాతం లాభపడింది. బీఎస్ఈలో 1.83 శాతం లాభపడి రూ. 1,391.20 వద్ద క్లోజయ్యింది.

### ఓపెన్‌ఏఐతో ఎటర్నల్ చెట్టాపట్టాల్

వివిధ విభాగాలవ్యాప్తంగా కృత్రిమ మేధ(ఏఐ) వినియోగాన్ని పెంచుకునే దిశగా ఓపెన్‌ఏఐతో భాగస్వామ్య పరిధిని మరింతగా విస్తరించినట్లు ఎటర్నల్ వెల్లడించింది. దీని ప్రకారం జొమాటో, బ్లింకిట్, డిస్ట్రిక్ట్, హైపర్‌ప్యూర్‌తో పాటు తమ భాగస్వామ్య ప్లాట్‌ఫాంలు, అంతర్గత వ్యవస్థల్లో ఏఐ వాడకాన్ని పెంచనుంది. కస్టమర్లు, భాగస్వాములు తమ ప్లాట్‌ఫాంలను మరింత మెరుగ్గా ఉపయోగించుకునేందుకు వీలు కలి?పంచే కొత్త మార్గాలను ఆవిష్కరించేందుకు ఓపెన్‌ఏఐకి చెందిన ఎంటర్‌ప్రైజ్ ఏపీఐ ప్లాట్‌ఫాంతో కలిసి ఎటర్నల్ పని చేయనుంది. అంతర్గతంగా తమ ఆటోమేషన్ ప్లాట్‌ఫాం స్టిచ్‌తో జీపీటీ-5.3-కోడెక్స్‌లాంటి లేటెస్ట్ కోడింగ్ మోడల్స్‌ని అనుసంధానం చేయడంపై దృష్టి పెట్టనుంది.


# హవాయిలో బద్దలైన అగ్నిపర్వతం

## 1,300 అడుగులకు పైగా ఎగసిపడ్డ లావా ఆకట్టుకుంటున్న కళ్లు చెదిరే రాత్రి దృశ్యాలు




**అత్యంత భారీ పరిమాణంలో నిప్పు రవ్వలు వేలాది అడుగుల ఎత్తుకు ఎగసిపడుతుంటే ఎలా ఉంటుంది? ఇదుగో, అచ్చం ఇలాగే ఉంటుంది! హవాయి దీవుల్లో కిలవెయా అగ్నిపర్వతం బద్దలైంది. అందులోంచి లావా ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతోంది. దాని తాలూకు రెండు పాయలు సోమవారం రాత్రి ఫౌంటేన్ మాదిరిగా పైపైకి ఎగజిమ్మాయి. ఒకటి 1,300 అడుగులు, మరొకటి 1,000 అడుగుల చొప్పున పైకి ఎగశాయి. ఆకాశంలో ఎర్రని కాంతులతో చూపరులను కట్టిపడేశాయి. వాటి తాలూకు బూడిదైతే ఏకంగా 35 వేల అడుగుల ఎత్తు దాకా చేరింది! ఈ దృశ్యాలను లక్షలాది మంది ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించారు. హవాయి నేషనల్ పార్కులోని కిలవెయా ప్రపంచంలో అత్యంత చురుగ్గా ఉన్న అగ్నిపర్వతాల్లో ఒకటి. దాని అడుగున భారీ పగుళ్లున్న కారణంగా మాగ్మా ప్రవాహాలు తరచూ తేలిగ్గా పైకి ఎగదన్నుతూ ఉంటాయి. దాంతో అది పదేపదే బద్దలవుతూ, భారీగా లావాను వెదజల్లుతూ వీక్షకులను ఆకట్టుకుంటూ ఉంటుంది. ముఖ్యంగా గత డిసెంబర్ 23 నుంచీ ఇప్పటిదాకా కిలవెయా పదేపదే బద్దవుతూ, కొన్ని గంటల వ్యవధిలోనే శాంతిస్తూ వస్తోంది. ఈసారి అది 1.5 కోట్ల క్యూబిక్ అడుగుల మేరకు లావాను వెదజల్లి ఉంటుందని అంచనా! అది ఏకంగా 11 వేల ఒలింపిక్ సైజు స్విమ్మింగ్‌పూల్స్‌ను నింపేందుకు సరిపోతుందట!! ఎప్పట్లాగే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో ప్రాణ, ఆస్తినష్టం వంటివేవీ సంభవించలేదు. మూడు వారాల తర్వాత కిలవెయా మరోసారి బద్దలవుతుందని భావిస్తున్నారు.**

# డాక్టర్ ఏఐతో తస్మాత్ జాగ్రత్త!




కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహాయంతో తమంతట తామే పనిచేసే (ఆటోమేటెడ్ గైడెన్స్) డిజిటల్ యాప్‌లతో పెను ప్రమాదాలే వచ్చిపడుతున్నాయంటూ చాలా ఫిర్యాదులు అందుతున్నాయి. దాంతో అవి చేసే సిఫార్సులు ఒక్కోసారి పెద్దపెద్ద ముప్పులు తెచ్చిపెడుతున్నాయంటూ ప్రముఖ వార్తా సంస్థ 'రాయిటర్స్' హెచ్చరిస్తోంది. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) కాలూనని రంగమంటూ ఏదీ లేదు. చట్టాలూ, సాఫ్ట్‌వేర్, విద్యా, వినోదంతో పాటు ఆఖరికి లక్షలాది మెడికల్ కేసుల అనుభవంతో వైద్య విద్య, చికిత్సల్లో కూడా అది పాలుపంచుకుంటోంది. ఇక చైనాలాంటి దేశాలైతే ఏఐతో నడిచే క్లినిక్‌లూ, హాస్పిటళ్లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నాయి. మిగతా రంగాలెలా ఉన్నప్పటికీ... వైద్యరంగంలో మాత్రం ఏఐతో కొన్ని తప్పులూ, పొరబాట్లు జరుగుతున్నాయనీ, ఇవి ఆందోళన గొలిపేలా ఉన్నాయంటూ డాక్టర్లు, మెడికల్ ప్రొఫెషన్‌లో ఉన్న నిపుణులు బెంబేలెత్తుతున్నారు. ఒకవేళ పేషెంట్లు తమంతట తామే ఏఐకు తమ సమస్య చెప్పుకుని ఆ మేరకు వైద్య సలహా పొందితే అది ఆందోళనకరంగా పరిణమించేందుకు అవకాశాలు లేకపోలేదంటూ హెచ్చరిస్తున్నారు. టర్కీ (తుర్కియా) రాజధాని అంకారాలోని ఒక హాస్పిటల్‌కు వచ్చిన ఒక పేషెంట్ తాలూకు కేస్‌స్టడీతో ఒక సంఘటన వెలుగుచూసింది. అదేమిటంటే... ఆ హాస్పిటల్‌లో పనిచేసే డాక్టర్ సెమ్ అక్సోయ్ అనే డాక్టర్ దగ్గరికి కౌమార వయస్సులో ఉన్న ఓ పద్దెనిమిదేళ్ల పిల్లాడు వచ్చాడు. అతడికి కాలిలో క్యాన్సర్ గడ్డ ఉందని నిర్ధారణ అయ్యాక తన కేసు వివరాలను 'ఏఐ'కి సంబంధించిన చాట్ జీపీటీకి తెలిపి తనకు సలహా ఇవ్వాలంటూ కోరాడు. అంతే... "నువ్వు ఐదేళ్లకు మించి బతకవు" అంటూ ఏఐ సమాధానమిచ్చింది. ఈ సమాచారం ఆ కుర్రాడిని ఎంతగా ఆందోళనపరిచి ఉంటుందో ఎవరైనా ఊహించవచ్చు. కానీ ఓ సర్జికల్ ఆంకాలజిస్టూ, ఓ ??లాస్టిక్ సర్జన్ నిర్వహించిన సర్జరీల తర్వాత అతడు పూర్తిగా కోలుకున్నాడు. అంతేకాదు... "ఇప్పుడు నీలోంచి క్యాన్సర్ తొలగిపోయినట్టే" అంటూ భరోసా కూడా ఇచ్చారు. అయితే మళ్లీ అదే అబ్బాయి కొన్ని వారాల తర్వాత డాక్టర్ అక్సోయ్‌కు మరోసారి ఫోన్ చేశాడు. ఈసారి వచ్చిన ఫోన్ సందేశంలోని సందేహమేమిటంటే... "నాకు తరచూ దగ్గు వస్తోంది. అంటే మొన్నటి క్యాన్సర్ ఇప్పుడు ఊపిరితిత్తులకు సోకిందంటారా?" అని అతడు ప్రశ్నించాడు. అయితే డాక్టర్లు అతడి ఊపిరితిత్తులను పూర్తిగా పరీక్షించాక తేలిందేమిటంటే అతడికి క్యాన్సర్ ఏమాత్రం లేదు. అయితే... ఆ పిల్లాడు ఈమధ్య సిగరెట్లు తాగడం మొదలుపెట్టడమే అతడి దగ్గుకు కారణమని తేలింది. "ఏదైనా వ్యాధి నిర్ధారణ చేయాలంటూ కేవలం లక్షణాలను మాత్రమే చూడకూడదు. అతడికి ఆ లక్షణాలు కనిపిస్తున్న సందర్భాలనూ పరిశీలించాలి. ఆ యువకుడు ఇటీవల పొగతాగడం మొదలుపెట్టినందువల్ల దగ్గు వచ్చిందని తేలింది. వైద్యవిజ్ఞాన సమారమంతా ఓ దట్టమైన అడవి అయితే... ఇలా అరకొర పరిజ్ఞానంతో అందులో తిరగడమన్నది దారీతెన్నూ తెలియకుండా అందులో తప్పిపోవడం లాంటిదం"టూ డాక్టర్ అక్సోయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా 'ఏఐ' సంస్థలకు సంబంధించిన ఓ ప్రతినిధి మాట్లాడుతూ... "ఇలాంటి అనుభవాల తర్వాత... ఏఐ అడగాల్సిన ప్రశ్నలను నమోదు చేస్తూ కృత్రిమ మేధ మరింత సమర్థంగా, పరిపుష్టంగా పనిచేసేలా మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. అయితే కృత్రిమ మేధ ఎప్పటికీ ఓ డాక్టర్ / మెడికల్ ప్రొఫెషనల్‌కు మంచి ప్రత్యామ్నాయం కాబోదంటూ ఆయన తెలిపారు. ఇక్కడ ఈ టర్కిష్ అబ్బాయి ఉదంతం రెండు అంశాలను సూచిస్తోంది. మొదటిది... ప్రపంచంలోని చాలామంది వ్యక్తులు... తాము హాస్పిటళ్ల వరకూ వెళ్లాల్సిన శ్రమ తప్పడం కోసం అలాగే తమ ప్రైవసీని కాపాడుకోవడం కోసం టెక్నాలజీ ఆధారిత సలహాల మీద ఎలా ఆధారపడుతున్నారనే అంశం. ఇక రెండోది... ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు తమకున్న పరిజ్ఞానంతో సమాజాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నాయో తెలపడం కోసం ఈ టర్కీ అబ్బాయి ఉదంతమే ఒక తార్కాణం.




### మేర దాటుతున్న మేధ...

ఈ నేపథ్యంలో చూసినప్పుడు కొన్ని మెడికల్ యాప్స్ తమ నైతిక పరిధులను దాటుతున్నాయి. ఉదాహరణకు 'యురేకా హెల్త్' అనే ఓ యాప్ తనను తాను "ఆల్ ఇన్ వన్ హెల్త్ కంపేనియన్'గా ప్రకటించుకుంది. అంటే... ఆరోగ్యం విషయంలో అన్ని వ్యాధుల నిపుణుడూ తానే అయిపోయి ఆరోగ్య సమాచారాన్ని తెలుపుతానంటూ గొప్పలు చెప్పుకుంటోంది. అయితే ఆపిల్ యాప్ స్టోర్ మాత్రం కొంత సంయమనం పాటిస్తూ... "ఇది కేవలం తగిన సమాచారాన్ని తెలుసుకోవడం కోసం మాత్రమే. తాను వ్యాధి నిర్ధారణగానీ లేదా చికిత్సగానీ చేయడానికి తగనం"టూ" స్పష్టం చేస్తోంది. కానీ దాన్ని అభివృద్ధి చేసిన సంస్థవాళ్లు మాత్రం 'మీకు మీరే మీ డాక్టర్' అంటూ ప్రచారాలు చేసేస్తున్నారు. అలాగే "ఆస్క్, డయాగ్నోజ్, ట్రీట్" అనే మరో సైట్ వాళ్లు మరికాస్త ముందుకెళ్లి "మా ఐఏ వ్యాధి నిర్ధారణా చేసేస్తుంది. వాడాల్సిన మందుల్ని సూచిస్తూ ప్రిస్క్రిప్షన్ కూడా రాసేస్తుంది. ఈ ప్రపంచంలోని హాస్పిటల్స్‌లో వాస్తవంగా మీకు ఎలాంటి చికిత్స దొరుకుతుందో దాన్ని ఇక్కడే మీకు సూచిస్తుంది" అంటూ గొప్పలకు పోతున్నారు. అయితే... రాయిటర్స్ సంస్థలో వచ్చిన వార్తల వల్ల... "యురేకా హెల్త్" యాప్ కారణంగా జరిగిన అనర్థాలను తెలుసుకున్న తర్వాత 'ఆపిల్' సంస్థ సదరు యాప్‌ను తమ స్టోర్‌నుంచి తొలగించింది. అంతే కాదు... ఏ సమాచారం ఆధారంగా; ఏ పద్ధతుల ద్వారా; ఏయే అంశాల సహాయంతో వ్యాధి నిర్ధారణ విషయంలో ఆ నిర్ధారణకు వస్తున్నారో స్పష్టంగా తెలపాలంటూ యాప్‌ను అభివృద్ధి చేసే నిపుణులకు స్పష్టమైన సూచనలు చేసింది.

### మెడికల్ యాప్స్!

ఇటీవల కృత్రిమమేధ (ఏఐ) సహాయంతో గూగుల్ లేదా ఆపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే మెడికల్ యాప్‌ల సంఖ్య బాగా పెరిగింది. నిజానికి అవి ఎలాంటి వ్యాధి నిర్ధారణా చేయకూడదు. అయినప్పటికీ వాటిని ఆశ్రయించి... తమ సమస్య ఏమిటో తెలుసుకోవడమన్నది చాలా ఎక్కువైంది. అయితే ఇక్కడ ఒక చిక్కుముడి ఉంది. నిజానికి ఏఐ ఎలాంటి వ్యాధినిర్ధారణా (డయాగ్నోజ్) చేయకూడదు. కానీ యూఎస్ ఎఫ్‌డీఏ (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) సంస్థ నియమాల ప్రకారం... ప్రజల ప్రాథమిక అవగాహన కోసమే సమాచారం తెలిపే సందర్భాల్లో ఆ చాట్‌బాట్‌లు ఎవరి అనుమతులూ తీసుకోనక్కర్లేదు. అందుకోసమే "తాము డాక్టర్‌కు ప్రత్యామ్నాయం కానేకాదనీ,వ్యాధిని నిర్ణయించడంలో విషయంలో తాము చేసేది 'తుది నిర్ధారణ' కాదం"టూ స్పష్టంగా సూచన (డిస్క్లెజి?లయిమర్) చేస్తుంటాయి.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.